7687

ఆంధ్రసర్వస్వము

మాసపత్రిక

సంపాదకుఁడు

పడిది వేంకటరావు

రాజమహేంద్రవరము

సంపుటము ౧

సంచిక ౧

విషయసూచిక

మాతృభాషా సందేశము

[త్రిపురాన వేంకటసూర్యప్రసాదరావుగారు]

సీ. అవనీదనంబుల కన్యోన్యసౌహృద్భావ
మవగతంబుగఁ జేయునట్టిచతుర
తనుఁ గొల్చువారి కింకను నందుభవ్యవ
దావాప్తి సమకూర్చునట్టివరద
సంసారగహనసంచరణఖిన్నము లైన
జనచిత్తములకు విశ్రామభూమి
విబుధజిహ్వాసింహపీఠి కాసీన యై
లోక మేలెడుసర్వలోకరాజ్ఞి

తే. యఖిలలోకకుటుంబిని యైనవాణి
గీతసాహితీరసమయక్షీరములను
దొలఁకుచుండెడుతనచన్నుదోయిఁ గుడిపి
తనదుబిడ్డల నాంధ్రులఁ దనుపుఁ గాత

క. సోదరులలోనఁ బోడము వి
వాదముఁ గని తల్లి యాంధ్రవాగ్దేవివిషా
దాదరకోపకృపాకలి
తాదేశం బిడియె నిటు నిజాత్మభవులకున్.

ఆ. మన్ననమునఁ దనదు మహితాశయము దోఁపఁ
జేసి మీకుఁ దెలియఁ జెప్పు మనియె
నంబనుడులు గాఁద దాదేశమును మీకు
విన్నవింతు వినుఁడి యన్నలార.

ఉ. పుత్రకులార నాదు పెనుపున్
మదిఁ గోరెదు మీర లీగతిన్
మైత్రిఁ దొఱంగి యొండొరులు
మాటికి వ్యర్థవివాదమగ్నులై
ధాత్రిని బైపమం బెనుపు
దాల్చెద నాసరివారిలో మహా
పత్రప నాకుఁ గూర్చుటిది
పాడియె యేమను దానమిమ్మకో

క. వాదులుఁ బ్రతివాదులు నవుఁ
గాదని డీకొనుటె కాని కర్తవ్యాంశం
బేది యొ మెఱుంగ రైరి
గాదిలిసుతులార బుద్ధి గలదో లేదో.

తే. గ్రాంధికము మేలు గ్రామ్యంబు కంటె ననుచు
గ్రాంధికముకంటెఁ గడుమేలు గ్రామ్యమనుచు
నుభయవాదులు వాదించుచొండొరులను
దిట్టికొంటయ కాక నన్ దిట్టుచుంద్రు.

క. గ్రామ్యగ్రాంధికవాదము
భూమ్యాకాశములనిండిపోయె నపుర సి
స్సామ్యగతిఁ దిట్టుకొంటయ
సమ్యక్ఫలమయ్యె నీకు ననునేమీకున్.

క. మీ కిక వాదము వలవదు
నాకలరూపెఱుఁగఁ జెప్పినాకుఁ గడుహితం
బౌ కార్యము వివరించెద
మీకున్ నాహితము గడు సమీ
హితము గదా

ఆ. గ్రామ్యవాదులకును గ్రాంధికవాదుల
కగ్రగణ్యులైన యాత్మజులకు
వేఱువేఱ చక్క వివరింతు లోకస
మ్మతము బుధమతము వాదభమతము హితము

(సశేషము)

ఆంధ్ర సాహిత్య పరిషత్తు—చతుర్దశ సమావేశము

ఆంధ్రసాహిత్య పరిషత్సభ ఈసంవత్సరము కాకినాడయందు ఫిబ్రవరి 6—7 తేదీలలో జరిగినది. ఆహ్వానసంఘాధ్యక్షులు డా॥ బి॥ కొమ్మిరెడ్డి సూర్యనారాయణమూర్తినాయుడుగారు. అధ్యక్షులు బ్రహ్మశ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహకవిగారు. కవిగా రధ్యక్షపదవి నలంకరించుట కష్టాలా? ఇది సాహిత్యసభ కదా!

సాహిత్యపరిషత్తు పదునాలుగు సంవత్సరము లరణ్యవాసము చేసినది. ఇక అజ్ఞాతవాస మెంతకాలము చేయునో? ఇంతకాలమయి పరిషత్తు నెలకొల్పఁబడినను దొరతనమువారు దీని యునికినయిన గుర్తించినటులఁగాన్పించదు. గమనించినచో విద్యార్థులకు పఠనీయగ్రంథములు నిర్ణయించు సందర్భమున నయిన దీనిఅనుమతి బడయకుందురా? ఆమాత్రమయిన లేకున్న మన పరిషత్తుయొక్క ప్రయోజన మేమి? ఆంధ్ర విశ్వవిద్యాలయము కూడ వచ్చినదే! పట్టుమని పది శాస్త్రగ్రంథము లాంధ్రమున లేవే? అట్టి గ్రంథములు వ్రాయించుభారము మన పరిషత్తుది కాదా?

పరిషత్తువారి నిరంకుశాధికారమెంతమాత్రము బాగులేదు. వారింతకన్న విశాలహృదయమును ఉన్నతభావములును చూపినఁగాని పరిషత్తు గతి యెన్నటికినింతియు. రామయ్యపంతులుగారు పరిషత్తును నెలకొల్పిరను మాట వాస్తవము. దానికొఱకు 40 వేల రూపాయలు నిలువచేసియే యుండవచ్చును. ఆగౌరవము చాలును. అంతటితో తృప్తిపొంది పంతులుగారు విశ్రాంతి తీసికొనుట యుక్తము. లేకున్న తమ పరిషత్పత్రిక యింకను కొంత కాలము గుంటపువ్వులు పూయుచుండు ననుట నిక్కము. పరిషత్తొకరి సొమ్ము కాదను సంగతి పంతులుగారెఱుగనిది కాదు. ఎల్లకాలము పరిషత్తిట్లే యుండుననుటకు వీలుపడదు. పరిషత్తును తమ వెంట తీసికొనిపోవుటకే స్థాపించిరా పంతులుగారు? పరిణయము గావించిరి కూడను. అత్తవారింటికి వచ్చు ప్రాయము వచ్చినది. పుట్టినింటిపరిస్థితులకును మెట్టినింటి పరిస్థితులకును ఎంతయేని వ్యత్యాస ముండును. దేశము వేఱు. కాలము మారినది. పరిస్థితులు మారినవి.

ఈ సంవత్సరము సభ చివరకు గరిటిభాగవతముక్రింద పరిణమించినది. పరిషత్తువారు చేసిన తీర్మానములలో ముఖ్యముగ గమనించవలసినవి రెండు కలవు.

అందు మొదటిది పరిషత్కార్యస్థానమును కాకినాడకు మార్చుటకు తీర్మానింపఁబడుట. ఈతీర్మానము కాగితముమీద నుండవలసినదే. ఏలందురేని, ప్రతిసంవత్సరము ఏదో ఒక పురమునకు కార్యస్థానము మార్చుటకు తీర్మానించుటయు, మరునటి

సంవత్సర మా తీర్మానమును రద్దుచేసి యింకొక పూర్వమునకు మార్చుటకు తీర్మానించుటయు నాచారమై యున్నది. తుద కెచ్చటకును మార్చుటలేదు. కావున పరిషత్కార్యస్థానము కాకినాడకువచ్చినపిమ్మట గాని యీతీర్మానములులోనికి వచ్చె ననుటకు వీలుండదు.

రెండవది నిరూపితమగునుసభలో వ్యావహారికభాష కనుకూలముగ నుపపాదించిన తీర్మానమును రద్దుచేసి, వ్యావహారికభాషకు పరిషత్తునందు తావొసంగకుండుటకై 1914 సంవత్సరమున కాకినాడయందు జరిగిన పరిషత్సభలో గ్రాంథికభాష కనుకూలముగ నుపపాదించిన తీర్మానమును తిరిగి ఉపపాదించిరి.

ఈ రోజులలో తీర్మానము లడ్డగలవా యని ఒక సందేహము. నానికొంపక యిన అడ్డుకలను గాని సారస్వతభవనమున కడ్డు కాన్పింపను. నేడు ఆంగ్లవాఙ్మయ సంపర్కఫలము పూర్తిగనున్న దనవలసి యున్నది. ఇప్పుడు ఆంధ్రవాఙ్మయతరంగముల నానాకశ్మలము కొట్టుకొని వచ్చుచున్నది. ఇది వరద సమయము కొంతకాలము పోయినం గాని బురదవిరిగి తేటనీరు కాన్పించదు. నేడావరద నాపుటకుఁగాని తేపాబురద నమగునను త్రోసివేయుటకుఁ గాని తీర్మానము లనవసరములు. ప్రకృతి యందే మార్పు సహజము.

ఎన్నివిధములచేత నాలోచించినను భాషయందే మార్పు తప్పదు. అది ప్రకృతిజన్యము. ఇవి పూర్వపురోజులుకావు. తెలుఁగనిన నలుగురకును అభిమానమెక్కువైనది. అన్యభాషాపదములు కుప్పలు కుప్పలుగ వచ్చి మన భాషయందు కలిసినవి. కలియుచున్నవి. కలియఁగలవు. ఛాందసవృత్తి పూనినలాభము లేదు. ఆంధ్రభాష నేడు ప్రజాపోషణమునం దున్నది. కవి సేకాలమునను పోషకుని అభిరుచి కనుకూలముగ వ్రాయువలెను. వ్రాయును. నేడు ప్రబంధములు కావలసినవారేరి? భాష త్రొక్కిపివేయబడినది ఛాందసులు పరితపించుటయు సహజము పరితపించిన లాభమును గాన్పింపదు. ఇది గద్యయుగము. (pge of prose) అనేకోద్గ్రంథము లితర భాషలనుండి తర్జుమా చేయించవలసియున్నది. శాస్త్రగ్రంథములు వ్రాయించవలసి యున్నది. భాషకన్న భావమునిన అభిమానమెక్కువమైనది. ఇదే సంధిసమయము. ఒక్కొక్కకవి కొక్కొక్క వ్యాకరణము బయలుదేరిన గాని మన వాఙ్మయము సంపూర్ణవికాసము నొందదనువారు కూడ బయలుదేరిరి. కావున కంగ్లవ్యాగించి చూచుటయే కాని మనము చేయున దేదియు నులేదు. వ్యావహారికభాషావాదులు చెప్పు పెరిగి వారియిచ్చవచ్చినటుల వ్రాయుచున్నారు. వారివ్రాతలు పత్రికలన్నియు నామోదించుచున్నవి. ఆమోదింపకవీలులేదు.

గిడుగు వేంకటరామమూర్తిపంతులు పరిషత్తునుండి చీలిపోవుటచే గ్రాంథికవాదులు బ్రతికితిమని తలపకుందురుగాక. రామమూర్తిపంతులున్నప్పటి గౌరవము లేకున్నచో పరిషత్తుకు రాదని పరిషత్సభ్యులెఱుంగునది. అతడు పరిషత్తును విడిచిన పరిషత్తుకు కుడిచెయ్యి పోయినదన్నమాట వాస్తవము. ఆయనకన్న నీ గ్రాంథికవాదులేరును ఎక్కువ పరిశ్రమ చేసిన సాహిత్యవరులు గారని నొక్కి వక్కాణింపనగును. అతడొక వాదమునకు మొనగాడయినంతమాత్రాన పరిషత్తునుండి చీలిపోనిచ్చుట ధర్మమా? గౌరవసభ్యుడుగ నుండదగినవాని చందాసొమ్ము చెల్లించలేదను నెపమున వోటింగుపవరు నియ్యక పరిషత్తునుండి చీలిపోనిచ్చుటకన్న అవివేకము వేరొండుండునా? తాము రూలుప్రకారము చేసిరా యనినను అదే రూలుక్రింద నెక్కువసంవత్సరములు చందా చెల్లించని రంగారావుగారు వోటింగు అధికారమే లేనంతట కార్యదర్శిగనుండి తమనివేదికను చదువుట కెట్లర్హులో బోధపడకున్నది. అటుపైని రామయ్యపంతులుగారి చిత్తమందురు కాబోలునేము.

ఇంక నిఘంటువుసంగతి చూతము. ఏసంవత్సరమున కాసంవత్సరము నొకటి సంపుటము ముద్రింతుమనుటయే కాని బయటకువచ్చుటమాత్రము లేదు. మహారాజావారిసొమ్ము ఖర్చగుట లేదనుటగాదు. కాని ప్రస్తుత మీనిఘంటు వవసరమా? కాదా? వీరు వ్రాయించు నిఘంటు వెంతవఱకు సరియైనది. అను విషయములు చర్చించవలసి యున్నది. ఇట్టికార్యములకు పూనుకొనుట కన్యు లసమర్థు లనుమాట నిక్కము. ఇప్పుడున్న నిఘంటువులలో తల్లమానికము శబ్దరత్నాకరము. సీతారామాచార్యులుగారు అప్పటికి దొరికిన గ్రంథములయొక్క తాళపత్రప్రతులలోని పాఠాంతరములను పూర్తిగ గమనించి వ్రాసియున్నారు. అది పూర్తిచేసి కొద్ది సంవత్సరములే యైనది. వేఱొక పెద్ద నిఘంటువు వ్రాయించు టవసరమే; కాని సమయమింకను రాలేదు. అనేకోద్గ్రంథములు దొరకవలసి యున్నది. దొరకిన వానిలో కవిపేరు తెలియునివి కొన్నియు గ్రంథముపేరు తెలియనివి కొన్నియు పొత్తములు గలవు. దొరకినను అచ్చుకాని గ్రంథము లెన్నిలేవు. ఈగ్రంథము లన్నిటను మన మెన్నడును కని వినని నూతనపదము లెన్నియేని కలవు. ఇంకను కొంత వాఙ్మయపరిశోధనము తీవ్రముగ జరిపిన మీదటగాని సరియైన ఆంధ్రనిఘంటువు వ్రాయుటకు వీలుండదు. ఆంధ్రులలో పరిశోధన మిప్పుడే మొలకెత్తుచున్నది. సరియైన పరిశోధకులు బయలుదేరి తీవ్రముగ పరిశోధనము సలిపినచో నిఘంటువు వ్రాయుటకు సమయము మొకశతాబ్దమునకు రాగలదు. ఈయిరువదియవ శతాబ్దమున

కీ శబ్దరత్నాకరము చాలునని మా మతము.

మేమొకసారి నిఘంటుకార్యాలయమునకుఁ బోయి తాళపత్రగ్రంథముల నుపయోగించుచుంటిరా యని అందరిపండితుల నడుగ, వారు వానిదగ్గరకయిన బోవుట లేదనియు వావిళ్ళవారి అచ్చుప్రతులనే ఉపయోగించుచున్నారమనియు నుడివిరి. వావిళ్లవారి తప్పులతడకల నాధారము చేసికొని వ్రాయించు నిఘంటు వెంత సరిగ నుండునో ప్రాజ్ఞులకే యెరుక. దీనికగు వ్యయము శాస్త్రగ్రంథములు వ్రాయించుటకయి వినియోగించిన నెంతయు బాగుండెడిది. ఈసందర్భమున సాహిత్య పరిషత్తుకన్న విజ్ఞానచంద్రిక వేయిరెట్లెక్కువ భాషాసేవ చేసినదనిన నతిశయోక్తి కాఁజాలదు.

దేశీనిఘంటువుకన్న సరియైన ఆంధ్ర వ్యాకరణముయొక్క అవసరము హెచ్చు. పూర్వపుభాషకును నేటిభాషకును చాల వ్యత్యాస మున్నది. అన్యభాషాపదములు కుప్పలుకుప్పలుగా మనవాఙ్మయమునం దాఙ్గ్లశబ్దాదులు కలియుచున్నవి. భాషను వ్యావహారికభాషావాదులు తగులబెట్టుచున్నారని గ్రాంథికభాషావాదు లనిన లాభము సున్న. నన్నయకాలమున ఆంధ్రమున రెండువేలపదములే యుండగా వానికింకొక రెండువేలు పదములం చేర్చుటకు తిక్కనకును, దానికి మఱియొక రెండువేలు పదములు చేర్చుటకు శ్రీనాథాదులకును సాధ్య మొనగినవారే నేడిన్ని పదములవాడుటకు మనకు హక్కునిచ్చిరి. ఇంకముందీపదసంఖ్య ఎంతవఱకు పెరుగునో? దీనికంత మెక్కడనయున గలదా? ఆంధ్రము నన్నింతకాల మిట్లు పెరుగుచుండవలసినదే.

గిడుగు వేంకటరామమూర్తి పంతులుగారి పరిషత్తుతో మఱియొకసారి తగవులాడుట సమంజసము కాదు. దానికి ప్రస్తుతపరిస్థితులలో జీవముపోయ ప్రయత్నించుట అసంభవము. కావున వేఱొక పరిషత్తును స్థాపించి చక్కని వ్యాకరణమును వ్రాయుట లగ్గు. ఇందుకు మీకన్న అన్యు లసమర్థులు. వృద్ధుడను గదా యని శంకింపవలదు. మీ బలగము మీకు చాలును. అట్లు చేయుదురని మిమ్మాత్మికి నమ్ముచున్నాము. చావుకుపెట్టినఁగాని లంఘనములు కుదురవు. అవల United East India Company మాదిరిని పరిణమించిన పరిణమింపవచ్చును పరిణమింపకున్నను వచ్చిన భయ మేమియు లేదు.

వంగదేశమున రాజకీయసభలకు బోవు ప్రజకన్న పదిరెట్లధికముగ సాహిత్యసభలకు బోవుదురు. ఆ బోవువారిలో మాతృదేవతకొక వాఙ్మయపుష్పమును సమర్పించనివారరుదుగ నుందురు. మనదేశమునవో రాజకీయసభలకేగువారిలో సగమ

వంతుఁడయినను పరిషత్సభకు రాలేదు. వచ్చిన వారిలోనైనను ఆంధ్రభారతికి వాఙ్మయ పుష్పమును సమర్పించినవారు అరిది. ఇదియే యీ మూఁడువందల సంవత్సరముల నుండి బయలుదేరిన వంగవాఙ్మయమట్టి మహోన్నతదశకు వచ్చుటకును వేయి సంవత్సరములనుండియున్న మన వాఙ్మయము దాని గోలుకొనిన బోలకుండుటకును కారణము.

జయంతి రామయ్యపంతులుగారి విషయము

[శ్రీ. శే. తం. తే. పెరుమాళ్లయ్యగారు]

శా. శ్రీకల్యాణ గుణాళి కేళి సదనై చెల్వొంద లక్ష్మీస్పృహా
సాకల్యంబున నాంధ్రభారతి మహాసౌభాగ్య రేఖావరీ
పాకంబై తగు పాకవైరి విభవప్రాగ్భార ధౌరేయుఁడై
రాకేందూజ్జ్వల కీర్తి రామయ సుధీరత్నంబు చెల్వారెడిన్

ఉ. సందియమేల చూడ బుధజాల చకోరికచారుచంద్రికా
బృందము లాంధ్రవాణిరుచి బెంచునమంద సుధారసైక ని
ష్యందము లాంధ్రరాజ్యరమ కంచితచందన చర్చికాపరి
స్పందము లౌర రామబుధచంద్రుని పొందుయశః ప్రకాశముల్

ఉ. అయ్యలుపాటియెవ్వరు దయారస మందిల డియ్యవిల్లు గ
న్నయ్యకు దేశమందు జమునయ్యకు దానమునందు వేలుపుం
బెయ్యకు బెంపునందు నలవేలుపుజియ్యకు మా జయంతి రా
మయ్యకు రమ్యవాగ్విభవమండిత దక్షజనాభిలయ్యకున్

మ. సరసత్వంబున శాటపట్టుకరమున్ సత్యంబు నిత్యవ్రతం
బురుకల్యాణ గుణాళికిన్ గని ప్రభుత్వోల్లాసపుం దీవిబల్
సిరికిన్ బుట్టినయిల్లు వాక్చతురిమ శ్రీకిన్ నిదానంబు నా
దరమే మెన్న జయంతిరామయ కృతిన్ దాక్షిణ్యలీలాకృతిన్

పూర్ణయ్య ప్రధాని నిస్సంశయముగ నసాధారణప్రజ్ఞా దురంధరుడు. అతని బోలిన మంత్రిశిఖామణి పదునెనిమిదవ శతాబ్దమున మరియొకడు జనించియుండ లేదు. పదునెనిమిదవ శతాబ్దపు ఉత్తరభాగమున రాజ్యస్థాపనాకాంక్షతో విశ్వప్రయత్నములు గావించుచుండిన ఆంగ్లేయులకు, ఆటంకములను గల్పించినవి దక్షిణహిందూస్థానమున మైసూరు సుల్తానులతోటి యుద్ధములే గాని చరిత్రకారుల యభిప్రాయము. మెఱపువేగముతో, సైన్యములను నడిపించుచు, ఆంగ్లేయుల కింతింతనరాని, ఇక్కట్లు గల్గించుచు, యుద్ధములందు ఓడించుచు, తుదకు వారికీ దేశమున నిలువనీడయు, లేకుండ జేయునంతటి భీతి గల్గించిన హైదరల్లీ, టిప్పుసుల్తానులకు పూర్ణయ్య వంటి మంత్రిచూడామణి, రాజనీతివేత్త, వర్తనీతిజ్ఞుడుండుట బట్టియే మహమ్మదీయ ప్రభువులు ప్రయత్నములు జయప్రదములగుచుండెనని బ్రిటిషు చరిత్రకారులు పలుమారు లొప్పుకొని మెచ్చుకొనియుండిరి. ఆసుల్తానుల యెడతెగని సమరసన్నాహములకు వలయు, ధనసైన్యములు ప్రోవుజేసి యుంచుటకు విశ్వాసపూరితమైన పూర్ణయ్యగారి ప్రతిభావిశేషము, పరిపాలనాదక్షతయు ప్రాణబీజములయ్యెను. అంతటి సమర్థతతో స్వామిభక్తిని ప్రకటించి కీర్తికెక్కిన యీ పూర్ణయ్యయే టిప్పుసుల్తాను మరణానంతరము ఆంగ్లేయులకు మహారాష్ట్రులతోడి యుద్ధములందు మునిగియున్న మైసూరు రాజ్యముచేత ధనసైన్యసన్నాహములు జేసి పంపుచు విజయములు గూర్చి వారి కృతజ్ఞతకు పాత్రుడయ్యెను. అతని ప్రజ్ఞావిశేషములకు పరిపాలనాపద్ధతులను, శక్తిసామర్థ్యములను పలుమారు ప్రత్యక్షముగ గాంచుచు నచ్చెరువందిన వెల్లింగుటన్, వెల్లస్లీ ప్రభువులు మైసూరున కిట్టి మంత్రిశిరోమణి యుండుట బట్టియే మొదట నారాజ్యము దుర్నిరీక్ష్యమై దుర్జయమై యుండెననియు, నామహమ్మదీయ వంశనిర్మూలమయిన తరువాత మరల నతిసూక్ష్మకాలములో, కష్టకాలము గడచి సుఖమును, శాంతిని, ఐశ్వర్యమును బడయగల్గె ననియు పెక్కుసారులు శ్లాఘించి యుండిరి.

పూర్ణయ్య అసాధారణప్రజ్ఞా దురంధరుడనుట కెల్లవిధముల దగినవాడు. మొదట ముసల్మాను రాజవంశమునకు భృత్యుడై, హిందూరాజవంశమునకును, ఆంగ్లేయులకును, తేరిచూడగరాని శత్రువై రాజ్యాంగము నడపెను. ఆహిందూరాజవంశముననే పునస్థాపితము చేసిన వెనుక విశ్వాసపాత్రుడై, తనకు ప్రబల శత్రువులయియుండిన బ్రిటిషువారి కత్యంతహితుడై రాజ్యపాలనము పదునొకండేట నిష్కల్మషముగ నెల్లరునోహో యనగ బాలించి ప్రఖ్యాతివడసెను. కళంకమునకు తావిచ్చిన తన జీవితమును, పూర్ణయ్య కళం

కరహితముగా నెనర్చుటకు ప్రయత్నించి సిద్ధిగాంచెను. నిజస్వామి యగు బాలరాజునకు ద్రోహము వాటిల్లకుండ, నిల్లవేళల నంకుశముల వలె యున్న బ్రిటిషు ప్రభువుల యాగ్రహము జనింపకుండ, తన యజమానగౌరవము, స్వాతంత్ర్యాభిలాష, రాజభక్తి విశ్వాసములు చెక్కు చెదరకుండ ధరణీ చక్రము ద్రిప్పెను. ఆతని పరిపాలనము ఆంగ్లేయులకు మెప్పును, ఆశ్చర్యమును కలుగ జేసెను. మహమ్మదీయుల పాలనమున తెంపిలేని యుద్ధములచే, నెంతయు, చిక్కిశిథిలమైయున్న మైసూరు హిందూరాజ్యరము, మరల, మన పూర్ణయ్య బాహుచ్ఛాయల జీవకళతో, శుక్లపక్ష చంద్రుని వలె దినదినప్రవర్ధమాన మగుచువచ్చెను.

మైసూరు రాజ్యము జయింపబడిన తరువాత నాంగ్లేయులు, హిందూరాజును సింహాసనస్థుని జేయువేళ మంత్రి పూర్ణయ్యగారినే, రాజ్యభారము వహించి, చెల్లాచెదరై యున్న దేశమును, కష్టముల పాలయియున్న ప్రజలను, గాపాడ నియోగించిరి. ఆ దివాను పదవియందు పూర్ణయ్య జూపిన దక్షత, ప్రజ్ఞయు నద్భుతములు. ఎవరినిగాంచినను పూర్ణయ్య మాత్రము వారియెడల విశ్వాసమును, రాజభక్తిని గొరత లేక వెల్లడించుచు వచ్చెను. హిందూరాజ్యమును సంరక్షించుచు ఆశోపహతులయిన మహమ్మదీయ ప్రజాసంఘమును ఓదార్చి మరపించుటకు దగిన దక్షుడు పూర్ణయ్యయే యనిపించెను. దివానుగా నియమింపబడినతరువాత పూర్ణయ్య క్రొత్తస్వామిని గొలువవలసివచ్చెను. తనకును, పూర్వపునిజస్వామియగు టిప్పుసుల్తానునకును పరమశత్రువులయిన ఆంగ్లేయులకు హితుడు కావలసివచ్చెను. వారి యాజ్ఞానుసారము, వారి యంగీకారమును బడయుచు హిందూరాజ్యమును బరిపాలన చేయవలసివచ్చెను. అట్లయ్యును అసమాన ప్రజ్ఞాధురంధరుడగు పూర్ణయ్య, జారిన దేశగౌరవమును చక్కదిద్ది, దుస్థితియందు మునిగియున్న హిందూసంఘమును పునరుద్ధరించి ప్రజలకు శాంతియు, సుఖము నొసంగి, పరిపాలనముపట్ల గౌరవమును, భక్తిని విశ్వాసమును జనింపజేసెను.

పూర్ణయ్య ౧౮౦౦ మొదలుకొని ౧౮౧౧ వఱకు పదనొకండుసంవత్సరములు దివానుపనిచేసి రాజ్యమును చక్కపఱిచెను. ఆతని పరిపాలనా విధానమును, ఆతని ప్రయత్నములను, పద్ధతులను వర్ణించుటకు యీపుటలు చాలవు. కావున సూక్ష్మముగ సూచింప ప్రయత్నించెదము. ఆంగ్లేయులు కృష్ణరాజవడియరు సింహాసనముపై నభిషేకించుటకు పూర్వము పూర్ణయ్య దేశమును శాంతిపఱుపవలసివచ్చెను. దుర్మార్గులయిన జమీందారులను, దుర్గాధిపతులను, పాలెగార్లను వంచించి శిక్షించుటలో పూర్ణయ్యకు జనరల్ హారిసు మున్నగువారు విశేషసహాయమును చేసియుం

డిరి. తమంతటతామె వైరమును త్యజించి శరణుజొచ్చిన ద్రోహులను పూర్ణయ్య మన్నించి, గౌరవించి, వారివారి దుర్గములను, పాళయముల నిచ్చివేసెను. ద్రోహ మొందిన పాళెగాండ్లకు సహాయభూతులయి, తిరుగుబాటు గావించిన, చిట్టలదుర్గము, శ్రీరంగపట్టణములందుంచబడిన బ్రిటిషు సైన్యదళములను నాతిమూర్చి శాంతి నెలకొల్పి, బ్రిటిషుప్రభువుల కృతజ్ఞతను బడసెను.

తాను దివాను అయినపిదప, బ్రిటిషు రాజ్యహస్తము సంరక్షించుచుండ, తన రాజ్యమునకు మునుపటివలె పెద్దసైన్యమనవసరమని తగ్గించెను. రాజ్యమందుగల ప్రతి గ్రామములందు పూర్వపు పరిపాలనాపద్ధతిని చక్కబఱచి, పటేలు, కరణము, మొదలుగా గల యుద్యోగస్థుల నెప్పటియట్ల యేర్పాటు గావించెను. గ్రామపంచాయితీల నేర్పఱిచెను. గ్రామములందు పూర్వపు పద్ధతి ననుసరించి, వంతు కావలివాండ్రను నియమించి యే యకార్యములును జరుగకుండ కట్టడలు జేసెను. న్యాయస్థానములయందును, పన్నుతీయు యుద్యోగస్థులందును గౌరవభక్తివిశ్వాసములు గుదురునట్టు చేసెను. సంధివిషయమునకు జెందిన తగవులను తీర్పుచేయుటకై మహమ్మదీయుల కొరకు ప్రతి నగరమునందు కాజీల నియమించెను. హిందువులకు మహమ్మదీయులకు కలతలు పుట్టిన, వాటిని తగవు చెప్పుటకు అమీల్దారులను నియోగించెను. అమీల్దారునకే కార్యమునందు పంచాయితీదారులు సహాయులుగనుండ జేసెను. ఈ పంచాయితీదారులలో నిరుతెగలవారికిని చేరియొక యిద్దరును, ప్రతివాదిగావచ్చిన వారికి యిష్టమువచ్చినవాడొకడును వా ప్పన నుండునట్లు జేసెను. అన్యాయము జరిగినదని విలపించు అర్జీకి అదాలతు అప్పీలుకోర్టు ౧౮౦౧ సంవత్సరమున నేర్పాటు చేసెను. అంతవఱకును న్యాయముగ తానే యావిషయములను అప్పీలు విచారణ చేయుచుండెడివాడు. అదాలతుకోర్టునందు ఒక మహమ్మదీయుని, ఒక హిందువుని, న్యాయాధిపతులనుగా నియమించెను. పూర్ణయ్యగారి పరిపాలనమున నరహత్య చేసినవారికి గూడ ఉరిశిక్ష లేదనియు, నతడంత దయాళుడనియు యశము సంపాదించుకొనెను.

దివానుపూర్ణయ్య మహమ్మదీయ ప్రభుత్వమునకు బూర్వముండిన పన్నులు దీయు విధానము మరల నేర్పఱిచెను. అందువలన ప్రజలు సుఖించిరి పన్నులిచ్చుకొనలేక తమ క్షేత్రములనువీడి దేశాంతరగతులయినవారు మరల స్వగ్రామముల చేరుకొనిరి. అమీల్దారుల కృత్యములు, పన్నులువసూలు, న్యాయవిచారణ మునుపటివలె గాక మంచికట్టుబాట్లు జరుగ నారంభించెను. దివాను ఎప్పుడు ఏవేళను వచ్చి, తనిఖీచేసి తప్పులు బట్టి, యుద్యోగము

నుండి తీసివేయునో యని యథార్థకారణముల చిన్నయుద్యోగముల వారి కండ్లకీడ్చి శీఘ్ర గొలుపునట్టుల, తమను సహాయకులు కొన్ని చుండిరి. అట్టి మహాజనులకు ఫిర్యాదు లను వినుచు, స్వయముగా పరిష్కరించి తీర్పుచేయువాడట. ప్రజలకు దివానుగారు సాక్షాత్కరించిన భగవంతుడని తోచెను. దానితో నాతని పరిపాలనముపై సంస్థకి గౌరవము, విశ్వాసము గుదిరెను. వ్యవసాయపు పెట్టుబడులనిమిత్తము ప్రభుత్వము వారి బొక్కసమునుండి బదుళ్ళిచ్చు పద్ధతినేర్పరచి రైతుల కనేక సదుపాయములు చేసెను.

మైసూరురాష్ట్రమును, నూటయిరువది తాలూకాలక్రిందవిభజించి, ఒక్కొక్క తాలూకానొక్కొక్క అమిల్‌దారునిక్రింద నుంచెను. కొన్నితాలూకాలపైన సుబేదారు నుంచెను. పన్నులువసూలునందు సుబేదారుక్రింద షరాబు (Treasurer) ఒకడు సిరస్తాదారు ఒకడును సహాయముచేయుటకై నియమింపబడిరి. ఖజానాకొట్టును మూయునప్పుడును, తీయునపుడును, సుబేదారు, శిరస్తాదారు, షరాబులు ముగ్గురును ఉండవలెను. బొక్కసమందు ధనము తక్కువవచ్చినపుడు, ముగ్గురును, జవాబుదారులై యుండవలయును. పూర్ణయ్యగారి దివాన్గిరీ మొదటిసంవత్సరము నుండియు, రాజ్యాయము క్రమక్రమముగ వృద్ధిచేయుటకు ప్రయత్నములు జరుపబడెను. అతని పరిపాలనమున మొదటిసంవత్సరమున ఆదాయము 5175000 రూపాయలు, అతను దివానుపదవి వదలి పింఛను పుచ్చుకొను నాటికి 8675000 లకు పెరిగెను. అతని ప్రజ్ఞ, ఒక మూలనుండి బ్రిటిషుసైన్యములకు మహారాష్ట్రులతోడి యుద్ధములందు కావలసిన సహాయము సంపాదన జేయుచుండినను, రాజ్యముయొక్క ఆదాయమును, ప్రజల కేవిధముగా కూడ బాధకరముగా కుండ వృద్ధిజేసియుండుటలో గలదనియొప్పుకొనవలయును.

పూర్ణయ్యగారు చేసిన ధర్మకార్యములకు మితి మేరలు లేవు. పాడుచేయబడిన హిందూదేవాలయములను ప్రతిష్ఠ చేయించుటకును శిథిలముగుచున్న వాటిని బాగు చేయుటకు నాతడు విశేషధనమును వెచ్చించెను. ప్రతిచోటను ధర్మసత్రములను కట్టించెను. పాంథులకును, యాత్రికులకును నేటివఱకు "పూర్ణయ్యగారిధర్మసత్రములు" ఆశ్రయ మొసగుచున్నవి. కీర్తికాయుడైన పూర్ణయ్య నేటివఱకు మైసూరుప్రజలచే కృతజ్ఞతా పుష్పములచే బూజింపబడుచున్నాడు. వ్యవసాయ సౌకర్యములకై అతడనేక కాల్వలను తటాకములను త్రవ్వించెను. పాడయిపోయినవాటిని బాగు చేయించెను. ప్రయాణసౌకర్యములు గలుగజేయుటకు రాజబాటలను వేయించి వల

యు పోట్లు పెద్దవంతెనలను కట్టించెను. రైల్వేలు లేని ఆరోజులలో పూర్ణయ్యగారు వీనికై 56,000 వరహాలను వెచ్చించెనట! సర్ ఆర్థర్ వెల్లస్లీ, పూర్ణయ్యగారి పరిపాలనమును జూచి సర్ బారీక్లోజు దొరకిట్లు వ్రాసియుండెను. "పూర్ణయ్యగారి పరిపాలనము, ఆయన బొక్కసము ఎప్పుడు ధనమెంత కావలసిన నంతయు, సేనాబలమును, ప్రజలకొక తృప్తియు చేకూర్చునను కూర్పు అసాధారణప్రజ్ఞయు, సేనెప్పుడు యుద్ధప్రాంతపు హిందూదేశములో నుండెడిది. పూర్ణయ్యగారి ప్రతిభ నాకు ఆశ్చర్యమును కలిగించుచున్నది. ఆయనవంటి వారు నాకెవరును దేశీయులలో గనపడలేదు"

పూర్ణయ్యగారి జీవితము నింకొక ముఖ్యవిషయమును గూర్చిన రెండు మాటలతో ముగింతును. ఆయనకు తన దివానుపదవి నలంకరించిన నాటినుండియు నిద్దరు ప్రభువుల గొల్చుట యయ్యెను. బ్రిటిషువారి ధాటి కాగుచు తన హిందూ రాజును గొలుచుటయో, తన ప్రభువును నిరసించి ఆంగ్లేయులకు భృత్యుడగుటయో గావలసివచ్చెను. కాని పూర్ణయ్యగారు ఆత్మగౌరవమును ఇచ్చుటను పాడుచేసికొనలేదు. గొలిచినవాళ్లు, టిప్పుసుల్తానుల నెట్లుగొలిచెనో, అట్టి రాజభక్తివిశ్వాసములతోడనే, కృష్ణరాజ ఒడెయరును మైసూరును గొలిచెను. ఆంగ్లేయప్రభుత్వోద్యోగులీయని పరిపాలనావిధానము నందు అనుకూలమును జోక్యము కలుగజేసికొనుచుండ చాల కష్టముగా నుండెను. అయినను వారి పద్ధతులకు భంగము కలుగకుండ వారల మనసునకు నొప్పి కలుగకుండ తన స్వాతంత్ర్యమును గాపాడుకొనుచునే పరిపాలన చేసెను. తన వశమునకు అప్పగింపబడిన కృష్ణరాజకుమారుని విద్యాబుద్ధులు చెప్పించి పెద్దవానినిజేసి తన ప్రజలను కన్నతండ్రివలె కాపాడి వారలకు శాంతియు, సౌఖ్యమును, ఐశ్వర్యమును చేకూర్చి కీర్తికెక్కెను. రాజును పూర్ణయ్యను తాను సింహాసనమెక్కినవేళ కృతజ్ఞతా సూచకముగ యెలందూరు తాలూకాను జాగీరుగా నిచ్చి సత్కరించెను. బ్రతికి యున్నంత కాలము, కొలువులోనున్నప్పటి జీతము నిచ్చుట కేర్పాటు చేసెను.

ఒకసమయమున ఆంగ్లేయప్రతినిధి రెసిడెంటు ప్రతివిషయమునందును దివానునడిగి తెలిసికొనదగిన విషయములను రహస్యముగా, నాతని క్రింది యుద్యోగులనడుగుచు, వారితో నుత్తర ప్రత్యుత్తరములను జరుపుచుండెను. అది పూర్ణయ్యకు దెలిసిన వెంటనే యుగ్రుడై వెల్లస్లీప్రభువునకా విషయమునుగూర్చి వ్రాసెను. ఎల్లవేళల నాంగ్లేయప్రతినిధితో సహాయ సానుభూతులతో పరిపాలనము చేయుట కష్టమున్నప్పటికిని యాలెడు తఱుచు జోక్యము కలుగజేసినపుడెల్లను తిగవుపెట్టుచునే యుం

డెను. ఇదియంతయు గాంచిన వెల్లస్లీ ప్రభువు రెసిడెంటును, చీవాట్లు పెట్టుచు నొక యుత్తరమును వ్రాసి యింకముందెప్పుడును దివానుతో స్పర్థ దెచ్చుకొనకుండ ప్రవర్తింపవలయుననియు నేవిషయమును గూర్చి యే విశేషములు గావలసివచ్చినను యదియంతయు దివానునుండియే రాబట్టుకొనవలయుననియు శాసించెను. అప్పటి నుండియు పూర్ణయ్యపేరు చెప్పిన బ్రిటిషు రెసిడెంట్లకు గూడ బెదరుండెను.

తానార్జించుకున్న యశమును ధనమును పూర్ణయ్యగారు చాలకాల మనుభవింపలేకపోయెను. వార్ధక్యమాతని జిరకాలము జీవింపనీయదయ్యెను. ఒకప్పుడాయనను ఎవరో హైదరు, టిప్పూసుల్తానులను గొల్చిన హృదయముతో నెట్లు హిందూరాజునకు సేవకుడనైతివని యడుగగా నాయన యించుకయు చలింపక వెల్లస్లీ ప్రభువుచే తిరిగి స్థాపింపబడిన హిందూరాజ్యమును సంరక్షించి ప్రజలకు సౌఖ్యమును జేకూర్చి ఆ మహాసియునికి కృతజ్ఞతయును జెల్లడించుకొనుటకని ప్రత్యుత్తర మిచ్చియుండెను.

వర్షఋతువర్ణన

[అప్పళ్ళచక్రవర్తుల వెంకటరంగస్వామిగారు]

సీ. నీలకంఠోద్ధృత ♦ నిబిడపింఛచ్ఛదా భాతి
యే సిగపూవు ♦ పసలుదోప
లలితవిద్యుల్లతా ♦ లావణ్యతనుదీప్తి
యాకాశరంగమం ♦ దావరింప
భేకభేకజృంభిత ♦ భేకనంరావంబు
ఘనతాళగరిమతో ♦ గలయఁబర్వ
బహుపుష్పితానేక ♦ పారిజాతపరాగ
గంధజంబాలంపు ♦ గరిమదోప

గీ. జలితకేతకీ సుమరమ ♦ దర్పమూని
కరమునందు లీలాసుమ ♦ గరిమదోప
వరలు మౌక్తికాహారంబె ♦ వానగాగ
వర్షఋతుకాంత నటియైన ♦ నటిమజూపు.

నన్నయ ఆంధ్రమహాభారతసౌధ నిర్మాణము పూర్తికాకమునుపె కీర్తిశేషుడయ్యెను. తరువాత 2 నూరుల సంవత్సరములకు తిక్కన సోమయాజి నన్నయ ఉద్యమమును పూర్తిచేసెను. సోమయాజి ఆంధ్రకవులందఱిలో నగ్రగణ్యుఁడు.

తిక్కన భారతములోని 15 పర్వములను తెనిగించెను. ఉత్తరరామాయణమును నిర్వచనముగా ఆంధ్రమున వ్రాసెను. ఉత్తరరామాయణ కాలమునాటికి తిక్కన యజ్ఞము చేసియుండ లేదు. మొదట వ్రాసిన గ్రంథమగుటచే కవనము భారతకవిత్వమంత బింకముగా లేదట. ప్రథమప్రయత్నమగుటచే అంత బాగుగ నుండకపోయినను రసవంతముగనే యుండును.

తిక్కన భారతాంధ్రీకరణము విషయమై చాల కథలున్నవి. కవి నిద్రలో హరిహరనాథుని దర్శించినట్లును దేవదేవుఁడు తిక్కనచే రచియింపబడు భారతమును తన కంకితమీయుమని యడుగుటకు సాక్షాత్కరించినట్లును కవియే చెప్పియున్నాఁడు. కథలను కల్పించుటలోను పద్యాంతములు వ్రాయుటలోను తిక్కయజ్వప్రథముఁ డందురు. కాని నన్నిచోడుఁడుకూడ కలడు. నన్నయవలె నరాంకితము చేయక తిక్కన తనభారతమును హరిహరనాథున కంకితమొనర్చెను.

కూర్చుట సూక్తిరత్నములనకుం
గనకంబునకుం దగుఁ జనా
భ్యర్చితమైన భారత మపార
కృపా పరతంత్రమై
చెప్పిన దేవదేవునకు ప్రీతిగ
నిచ్చుట సర్వసిద్ధి నా
నేర్చినభంగి జెప్పి వరణీయుఁడ
నయ్యెద భక్తకోటికిన్

తిక్కన భారతాంధ్రీకరణము "ఆంధ్రావళి మోదముం బొరయు నట్లుగ" చేసెను. కృతి యిచ్చి ధనము నపేక్షించలేదు. భక్తకోటికి వరణీయుఁడగుటయు ఆంధ్రుల మెప్పువడయుటయు నితనికి ముఖ్యము. తాను రచింపబూనిన మొదటి పర్వము

"హృద్యమహాద్భుత చతుర్థమూర్జిత కథోపేతంబు నానారసాభ్యుదయోల్లాసి విరాటపర్వము" ఉద్యోగపర్వము మొదలగునవికూడ దీనికి తక్కువరావు—

తిక్కన కవిత్వమును వర్ణించుట కష్టము. తెనుగుపదములను వాడుటయందు ఉభయకవిమిత్రునకు ప్రేమ హెచ్చు. సంస్కృతము కూడ ఉపయోగించును. తిక్కన కవనమున అర్థగాంభీర్యము ఎక్కువ. చిన్నపద్యములో నాలుగైదు వాక్యముల నిముడ్చును. ఒక్కొక వాక్యములోని యర్థము విశేషముగా నుండును.

ఉఱిఁబాసి యేమిదలఁతో యుని
త్వమునవినుమ్ము ప్రబలుఁడైన యతనితో
వెరపున సంధి యొనర్చియు
గరంబు నమ్రుఁడు యనీతిగాఁ గొంద్రు బుధుల్

పాఱడిసిరెస త్రెవ్వఁగ
దాటిబెడిదమైనయెండ దనుకఁగనిప్పురం
బాఱె మధువంతవేఁకఁ
కాటులుజాలరులుసాచ్చి క్రిందుకొనంగ.
నక్క కేటిప్రతము గ్రుక్క యిమ్మాంస
మపహరించినపుడ యక్కేని
నేమియైనజేయు నిదిపాపశీలంబు
గపటధర్మకంచుకంబునువ్వో

నీతికథలసంగ్రహమున తిక్కనపద్యములు మిక్కిలి మనోహరములు మెచ్చుకొనదగిన అచ్చ తెనుగుపదములు లోకోక్తులు ఎక్కువగా నుపయోగింపబడును. ఒక్కొకచోట అన్వయ కాఠిన్యముండును. తిక్కనభారతమును చదివి ఆనందించవలసినదే గాని ఏవియో రెండుమూడు మాటలలో వర్ణింప సాహసించిన తిక్కన ఘనతకు తగియుండదు.

1 సాదుకేగసేని స్వినుతలపాలము ననకాని నిలువదుసుమ్మి కర్కటిగర్భము ధరియించునట్లు

2 బ్రువ్వఁగఁదిట్టఁగవించునుక్కినొచ్చెడు మదిమెప్పును చెప్పులు ఛీములు గట్టుడు! గౌరవేశ్వరా! పిల్లిపట్టిన యీరుపు సేసియున్న నేల బెల్లనేమ్ప

ఒక్కొక చోట నుపమాలంకారమును విషయమును బలపఱ్చుట కుపయోగించును.

మాలకరి పుష్పములు గోయుమాడ్కిఁ దేటిపువ్వుఁదేనియఁగొనియెడుపోలి కాకరంబులం గైకొని మయూరంబులం బరిహరించు! విధంబున మార్జాలంబులం బాటించి సింహంబులయెడ ననాదరంబు సేయు చందంబున

పాత్రవర్ణన చేయునపుడు విశేషణములను వాడుటలో నన్నయవలె తిక్కనయు ఘనుడే.

బకవిధ్వంసి జరాసురాంతకుడు Efc తిక్కనతాతయైన భాస్కరుడును సుందరకాండలో "హరకోదండ విఖండనుండు జనకక్ష్మాధీశు జామాత" ఉద్యోగపర్వములోని "కరితురగాది ఘట్టనయు" కారే రాజులు" అను పద్యములోని భావము నొకటియె. తిక్కన లాక్షణికకవి. ఆంధ్రపదప్రయోగమునకు పెట్టినపేరు. ఉభయకవిమిత్రుడు కవిబ్రహ్మ

నన్నయ తిక్కనల అనంతరమున ఎఱ్ఱాప్రగ్గడ భారతారణ్యపర్వ శేషమును తెనిగించెను. నన్నయ విష్ణువు కవిబ్రహ్మ బ్రహ్మ ప్రబంధపరమేశ్వరుడు పరమేశ్వరుడు. ఎఱ్ఱాప్రగ్గడ మహాపండితుడు అరణ్యపర్వశేషమును వ్రాయునపు డించుక అయినను భేదములేకుండ నన్నయ కవనమువలె వ్రాసిన నేర్పరి. "శారదారాత్రు"లు అనుపద్యముతరువాత "స్ఫురదరుణాంశురాగ" అనుపద్యమును వ్రాసెను. ఒకే ధారగా నవి యున్నవి. భేదము ఏమాత్రమును కాన్పించదు.

ఎఱ్ఱాప్రగడ ప్రబంధధోరణిని వ్రాయుటచే ప్రబంధపరమేశ్వరుడని బిరుదము వచ్చెనని వీరేశలింగముగారు వ్రాసిరి. భారతమొక ప్రబంధము కుమారసంభవము ప్రబంధము భాస్కరరామాయణము ప్రబంధము. సంస్కృతమునకూడ ప్రబంధశబ్దమీయర్థమునన వాడబడెను. మనుచరిత్రయొక ప్రబంధము పెద్దన ప్రబంధయుగమునకు మొదటివాడు ప్రబంధశబ్దమునకు క్రొత్తయర్థ మిటీవల కల్పింపబడినది. ఇట్టి విశేషార్థమున ఈశబ్ద ముపయోగింపబడలేదు. అష్టాదశవర్ణనలతో గూడినది ప్రబంధము. ప్రబంధశబ్ద మీయర్థమున కన్నడమున కలదు. ప్రబంధం కల్పనాకథా అని అమరమున ఉన్నది. కల్పనకథల నెవ్వరును వ్రాయలేదు. పింగళి సూరన యొకడె వ్రాసెను. ప్రబంధశబ్దము సామాన్యముగ కావ్యపరముగ నుపయోగింపబడుచుండెను. విశేషార్థమేమియు తోచదు. కాబట్టి పరమేశ్వరబిరుదము ఎఱ్ఱనకు ఇచ్చుటయందు ఆంధ్రపండితుల అభిప్రాయమేమన బ్రహ్మవిష్ణువులు, తిక్కన నన్నయలు. ఎఱ్ఱన పరమేశ్వరుడు. కవిత్రయము మూర్తిత్రయము.

నన్నయ కావ్యమునకున్న గుణములన్నియు ఎఱ్ఱన భారతారణ్యపర్వశేషమున ఉన్నవి.

ఎఱ్ఱాప్రగ్గడ నృసింహపురాణమును హరివంశమునుకూడ వ్రాసెను. ఎఱ్ఱన హరివంశము నాచన సోముని హరివంశము వలె నుండదు. సంస్కృతమునని హరివంశము రెండుప్రతులుగా నున్నది. ఒకటి వంశవర్ణనము మొదలగువానితో నిండియున్నది. ఇది అంతగా పాఠకుల నాకర్షింపదు. ఎఱ్ఱన భాషాంతరీకరించినది ఇదియే. సోమనకు దొరకినది రెండవది. ఇదివిశేషముగా గాథలతో నిండియుండలేదు. కొద్దిగా విష్ణుకథలున్నవి. గ్రంథము చిన్నది. పాఠకుల నాకర్షించునది. దీనిని సర్వజ్ఞుడుగ్రహించి పెంచి వ్రాసెను. సర్వజ్ఞుడు పరమేశ్వరుడుఒక్కడే యైనను సర్వజ్ఞునకె హరివంశరచనలో ఎక్కువ మెప్పు వచ్చినది. ఎఱ్ఱన మూలమునకు సరిగావ్రాయుటచే శంభుదాసునిగ్రంథము చిత్తము ఆకర్షింపదు. కాని కవిత్వము పటుత్వముగానె యుండును

శంభుదాసుని నృసింహపురాణము చక్కని గ్రంథము. కవి తన కళాకౌశల్యమును పూర్తిగా చూపెను. పద్యములు కొన్ని ఘట్టములయందు కఠినముగా నుండెను. భావముతో నిండియుండెను.

నన్నిచోడుడు నన్నయకు పూర్వుడనియు తరువాతివాడనియు వాదములు జరుగుచున్నవి. ఇటీవల స. వీరరాజుగారు చక్కగా విమర్శించి నన్నియయె నన్నయకు పూర్వుడనిరి. విమర్శకశిఖామణు లీయన సిద్ధాంతమును పరిశీలించి నిశ్చయింపవలసియున్నది. నన్నియ పదములు జాతీయములు మనకంతగా బోధపడవు.

తెనుగుభాష వివిధములుగనున్నది. విశాఖపట్టణమండలములోని తెనుగుపదము గోదావరిజిల్లాలో అదే అర్థములో నుపయోగింప బడలేదు. దత్తమండలములలో మఱియొకవిధముగా నుండును. ఉత్తరసర్కారులలో తత్సమ తద్భవములు హెచ్చుగా నున్నవి. దత్తమండలము గుంటూరు నెల్లూరుజిల్లాలలోని తెలుగున దేశ్యపదములు ఎక్కువ. నేనచ్చట నున్నపుడు భాషాభేదమును గ్రహించితిని. తిక్కనాదులు వాడిన పదములు లోకోక్తులు ఆభాగముల వారు వాడుదురు. ఆంధ్రపదములను విశేషముగా వాడుదురు. వారిభాషయు నిర్దుష్టము. నన్నియు కావేరీతీరపు ఒకయూరునకు తత్పరిసరదేశమునకు అధిపతి. ద్రవిడభాషల నన్నిటిని చక్కగా పఠించెను గీర్వాణభాషాపాండిత్యము సమగ్రముగాకలదు. కన్నడభాషాసాంప్రదాయములును కొంతవఱకు ననుసరించెను. ద్రవిడభాషాపదములను ప్రయోగించెను. తెనుగును ద్రవిడభాషలలో నొకటియగుటచే నన్నియ కాలమున వాడుకలోనుండ వచ్చును. ప్రతిభాషయు ఒక్కొక మండలములో ఒక్కొకవిధముగా నుండును. మన కలవాటు లేక పోవుటచేత నన్నిచోడుని పదములు వింతగా కాన్పించును.

నన్నిచోడుడు కవిరాజశిఖామణి కుమారసంభవమును కలావిలాసమును రచించెను. ఒంకణాదిత్యుని కుమారసంభవము కాళిదాసుని కావ్యమునకు సరియైనది కాదనియు కాశ్మీరదేశపు కవికృతమగు కుమారసంభవమునకు తెనుగు తర్జుమా అనియున్నది.

నన్నిచోడుడు మహాకవి యని విమర్శకులు [illegible] "సుకవి [illegible]శిఖామణి కావ్య[illegible] లత్యుత్కృష్టములై [illegible]" "మఱియు నాచన సో[illegible] మహా[illegible] దులందూ[illegible] సాధారణుడు గాఁడు" [illegible] భాషయు [illegible] యం [illegible] గూర్చు [illegible] సౌభాగ్యమును నిర[illegible] అర్థము పొంపేమన తిక్కనసోమయాజి నన్నిచోడునియందో తిక్కన యర్థము పొంపులకు పొంపులున్నవి. తిక్కన పదపరికరములకెల్ల మఱింత సంపన్నములుగానున్నవి నన్నెచోడునిపద పరికరమునకు గల సౌష్ఠవపుష్టిని, కవితకు గల పాకప్రౌఢిని జూడగాఁ దిక్కనవి యంత మెఱుగుగా దోఁపవు. మఱి నన్నిచోడుడు తిక్కనకుఁ బూర్వుడే యైనయెడల తిక్కన యాంధ్రకవితా సామ్రాజ్యమునం దగ్రాసనముకంటె నెక్కువ నన్నెచోడునకే యియ్యవలెను" అని విమర్శకులు స్పష్టముగా వ్రాసియుండిరి.

ఒంకణాదిత్యుని శైలి కథాసందర్భమునుపట్టి మాఱుచుండును. అన్నిపట్లను ఔచిత్యము ననుసరించియుండును. తపో

మహిమ శంకరు నర్చింప బోవు పార్వతిని
చూచి

తండ్రి—

దారమొత్తఁగి కోరవలదే, స్మర
హారునకు నీకు హస్తి మశకాంతర మూ
పరమునకు నీకుఁ బర్వత పరమాణ్వంత
రము దలంప బత్తి మెట్టులగుఁ

తల్లి—

పూవోపూవో యని చేతులపినననంగందు
సనివటిల్లెడు నామె జీవంబు నిలుచునే నిన్నుఁ బో
విడిచి మహోగ్రదుర్గముల బోల్పడఁగాన్
ఆలపుబాలవు గను గోమరాలవు గోమలివి
ముద్దరాలవు దలఁపం జాలవు బేలవుగాకిది
కాలమొతపమున కహర కాంతారములఁ.

యుద్ధఘట్టమందు—

హరభాలాంబకజాతకోపశిఖ ఘూ
మానీకసంభూతభీ కర శూలాసివిలగ్నహా
సుమహాట్టాంకాళి హుంకారని ష్ఠురదం
ష్ట్రోగ్ర విభాసి తాస్య నిలయా టోపోగ్ర
పూర్వామరేశ్వర రక్తాసవపానమత్త యి
దితచ్ఛాముండి దైతేశ్వరా।

అష్టమాశ్వాసమున శృంగారము వర్ణించునప్పుడు సన్నియ చక్కగా వ్రాసెను. ఆరవ ఏడవాశ్వాసములలో శివవర్ణనలలోను శివాశివుల సంవాదములోను ఆధ్యాత్మికవిషయములు చక్కగా వ్రాయబడినవి. శంకరాదిత్యు డచ్చటచ్చట శ్లేష ఉపయోగించును.

గోపతి కారుణ్యంబున గోపతిసారూ
ప్యవృత్తి గాని సురతవిహో। గోపతిపైఁ
జాలుపమరిన గోపతి నీళానుఁగంటె గోప
తివైకి.

(సశేషము)

జాబులు వ్రాయు వక్కణలు

[దవమంచి వేంకటసుబ్రహ్మణ్యశర్మగారు]

అప్పుపత్రము వ్రాసే లక్షణము

స్వస్తిశ్రీ విజయాభ్యుదయ శాలివాహన శకవర్షంబులు ౧౮౩౭ అగు నేటి చాంద్రమానేన దుర్ముఖనామ సంవత్సర మార్గశిర శు ౫ లు, గణేశపంతులవారికి, సూరాపు వ్రాయించ్చియిచ్చిన పత్రక్రమ మెట్లన్నను. నేను నా యవసరనిమిత్తమై అప్పుపుచ్చుకొన్నది రొఖ్ఖం ౧౦౮౦ యివేల అక్షరాలా పది వరహాలు. యిందుకు వొడ్డీ నెల ౧కి గ ౧౮౦కి వడ్డీ ల౦ లెఖను వొచ్చిన వొడ్డీ మొదలున్ను తీర్చగలవాడను. యిటనినా రాజీన వ్రాయించియిచ్చిన పత్రం। యిందుకు సాక్షులు—హరిహరాదులు-వీరినమ్మతిన నారాయణప్ప వ్రాలు.

దానపత్రానకు వ్రాసే శ్లోకాలు

ఏకైకాభగినీలోకా సర్వేషామేవ భూభుజాం। నభోజ్యాన కరగ్రాహ్యా విప్రదత్తా వసుంధరా॥ స్వదత్తా ద్విగుణం పుణ్యం పరదత్తానుపాలనం। పరదత్తాపహారేణ స్వదత్తం నిష్ఫలంభవేత్॥ స్వదత్తా పుత్రికాధాత్రీ పితృదత్తా చ సోదరీ। పరదత్తా చ మాతా చ। విప్రదత్తా వసుంధరా॥ స్వదత్తం పరదత్తం వా యోహరేత్తు వసుంధరా। షష్టిర్వర్ష సహస్రాణి విష్ఠాయాంజాయతే క్రిమిః॥ ౪॥

శ్రీగురుభాస్కరాచార్య నీలమేఘ స్వాములవారికి వ్రాయు వక్కణము

శ్రీ మద్యజన యాజనాధ్యయనాధ్యాపక దాన ప్రతిగ్రహషట్కర్మనిరతులయిన వైశ్యకులదేశిక సార్వభౌములయిన శ్రీగురుభాస్కరాచార్య నీలమేఘస్వాముల అయ్యగారికి, మీ అత్యంత ప్రియశిష్యులయిన మునిమడుగు స్థళవరస్థళస్థితాశేష నూటయిబ్బండ్రు నగరంవారున్ను, అనేక సాష్టాంగదండప్రణామంబులు చేసి చాయంగలవిన్నపములు— యీమర్యాదను, యీ ఫాల్గుణ శు ౨ లు మీ ఆశీర్వచనంవల్లను కన్యకాదేవి వరలబ్ధించాతను వాసవాంబ శ్రీజనార్దనదేవర కటాక్షంవల్లను మేమున్ను శుభం మీ సకలసామ్రాజ్య వైభవ విభవములకున్ను మాకానతివ్వగలబుధికి అప్పటప్పటికి ఆశీర్వచనపత్రిక వ్రాయించి పంపిస్తూ రావలెను. తర్వాతను.

సభకు వ్రాసే జాబులక్షణమ్

శ్రీ మద్యజన యాజనాధ్యయనాధ్యాపక దాన ప్రతిగ్రహషట్కర్మ నిరతులయిన నిష్ఠాకనిష్ఠీకృత వసిష్ఠ ప్రముఖ మునివర శ్రేష్ఠులయిన తరంగిణీతుంగ తరంగాయమాన వాగ్వైఖరీ ముఖరీకృత దిక్కాంతా స్తూయమానకీర్తి సంపన్నులయిన, అధీతిబోధాచరణ ప్రచారణ చతుర్దశీకృత చతుర్దశ విద్యావల్లభులయిన, తర్కకర్కశవచోవ్రజసంతాడితాశేష పక్షధరధరాధరులయిన, అద్వైత మకరంద తుందిలేందిందిరాయమాన మానసులయిన, సర్వతంత్ర స్వతంత్రులయిన, మాదృగ్బాల సుహృజ్జనసంరక్షణ బద్ధకంకణులయిన శ్రీమహామేరు సమానధీరులయిన శేముళ్లకోటస్థితాశేషవిద్వజ్జనములకున్ను, మునిమడుగు స్థితాశేషవిద్వజ్జనములున్ను అనేక నమస్కారాలు చేసి చాయంగల విజ్ఞాపన—

తటాకము

[అప్పిశ్శైచక్రవర్తుల వెంకటరంగనాథస్వామిగారు]

చ॥ భుజయుగళీ మృణాళములు • పొంకముగా చలియించు బాలికల్
సజలతుషారసీధువుల • జయ్యన మిత్రుని దప్పిదీర్చు సా
మజ కులకాంతలట్లు తన • మధ్యను కేళియొనర్చుచుండగా
సుజల విలాసధన్యయదె • చూడఁ దటాకము వింతగొల్పెడున్॥

క్రొత్తతెనుఁగు—ప్రాఁత తెనుఁగు

[ఒక భాషాభిమాని]

(గతసంచి కనుబంధము)

ఇఁకను, క్రొత్తతెనుగును గూర్చి క్రొత్తతెనుఁగువారి యభిప్రాయములు గంపలో మూసి పెట్టిన కప్పలవలె నున్నవి. ఒకరికంటె నొకరు పెంకెతనమునందు సమర్థులై యుండఁగ పూర్ణవిద్యయందుఁ బండితులు గాను కొందఱు మాత్రము తెనుఁగుసాంప్రదాయము నెఱిఁగినవారు నొట వీరిలోఁ గొందఱకు మాత్రమే కొన్ని యూహ లున్నవి. తక్కిన వారు వీరికి మద్దత్తుగాండ్రగుచు నూరూర భాగవతములు సలుపుచున్నారు. వీరు మాకు భాషాపాండిత్యములతోఁ బనిలేదనియు మాకుఁ దోఁచిన దెల్ల వ్రాయుచుందుమనియు మాది చిలుకపలుకైననుగాకిపలుకైనను చిన్నపలుకయినను బెద్దపలుకయినను మీరది సోదరభావముతో గ్రహించి గ్రంథస్థము గావింప వలయు ననియు వాదించుచున్నారు. కనుక వీరందఱవాదములకు నుత్తరమొసఁగుట ప్రాజ్ఞులకు లక్షణము గాదు. కాని వీరిలో బుద్ధిమంతులును, తెనుఁగు భాషయందు పరిశ్రమఁ జేసినవారును, క్రొత్తతెనుఁగు విషయమయి సరియైన యభిప్రాయములు గలవారును గొందఱున్నారు. వారికే మనము సమాధానము చెప్పవలయును. వారి వాదమును మనవాదములను నిష్పక్షపాతముగాను దురభిమాన రహితముగాఁ బరిశీలించి యేకో యొక నిర్ధారణకు రావచ్చును. అట్టివారిలో నగ్రగణ్యులైన మ. సెట్టి లక్ష్మీనరసింహముగారు మున్నే క్రొత్తతెనుఁగనఁగా నేమియో యెల్లరకుఁ గరతలామలకముగాఁ దెలిపినారు. వారు దెల్పినదేమన—"మన తెనుఁగు భాషలోఁ గాలక్రమమునఁ గొన్నిమార్పులు గలిగినవి. ఆమార్పులు మనలో నుత్తములును బండితులు నని పేరొందినవారు గూడ తమ తమ గృహముల యందును, సభలయందును నిరాక్షేపముగా, నిశ్శంకతో మాట్లాడు మాటలయందు నుపయోగించుచున్నారు. అట్టి పండితులే సభాంతరాళముల యందు నిరాఘాటముగా నుపయోగించు ప్రయోగములను మన మేల గ్రంథముల యందు వాడకూడదు? అట్టి ప్రయోగములు గ్రంథస్థము గావించిన నాంధ్రభాష కెట్టి సౌలభ్యము వాటిల్లునో చూడుఁడు. అంతియె కాక పాతకాలల యం దనేక సంగతులు నేర్చుకొన నున్న

చిన్నబాలురకు సులభమైన మామూలు మాటలతో వ్రాయుట కనుజ్ఞ నొసఁగి వారిపై, గృహారసం బాకింత చిలికి వారి కష్టము నేలతగ్గింపగూడదు. పిచ్చుకపైఁ చంద్రాయుధము వేయునట్లే నసరు కందు కూనలపై నా సూదీర్ఘసమాసములును, మీ వ్యాకరణములును బ్రయోగించెదరు. మీ మ వ్యాకరణయుక్తముగానే వ్రాయవచ్చును. వ్యాకరణముల భాషకు తరువాతఁ యిట్టి భాషయొక్క స్వరూపమును దెలుపును గాని వ్యాకరణము ననుసరించి భాష మారుచుండుటలేదు. మీ వ్యాకరణముల లో నే భాషయందు మారిన రూపములను గ్రహించి వానికి సూత్రములు జేసి వ్యాకరణశాస్త్రమును వృద్ధిపొందింపుడు. ఎన్నఁడో వేయిసంవత్సరముల క్రిందనున్న భాషాస్వరూపమును దెలుపు నన్నయభట్టీయమును బట్టిపెట్టి దానిప్రకార మిప్పటిభాష మార్చుకొనవలె ననుట కేవల మసమంజసము. మీరు వేయి సంవత్సరముల క్రిందటి వారివలె నిప్పుడున్నారా? వేషభాషలుగదా మనుష్యులకుఁ గావలసినవి. మీ వేషమును మార్చుకొన్నపుడు భాష యేల మారగూడదు. ఆర్యులార! ఈ సంగతు లన్నియు మీ దివ్యచిత్తములకు దెచ్చి పండితులు గ్రంథములయం దెట్లు వ్రాసుకొన్నను సరియే కాని, బాలురకుమాత్రముపాఠశాలలయందుఁగొన్ని నవీనరూపములను యథేచ్ఛముగాఁ బ్రయోగింపుట కనుజ్ఞనిడుఁడు?" అనివారుప్రయోగింపఁదలంచుకొన్న కొన్ని క్రొత్తతెనుఁగు రూపముల నుదహరించి, వానికి పూర్వకవిప్రయోగములను గూడఁ దృష్టాంతముగాఁ జూపినారు. ఇదియే క్రొత్తతెలుఁగునకు సరియైన యర్థము. ఈ వాదమంతయు సహేతుకముగానే యున్నది. "గీ. జుట్టు మారెనుబొట్టునుగట్టుమారె। భాషమారుట యిట్టి బాధలకట" అని యొకరు వ్రాసిన రీతిని మార్చుకొరకట్టి యల్లరులు పడుచున్నారు.

ఈ యిరువురివాదములను జూడ నొకరికొకరి కంతగా భేదమున్నట్లు గానరాదు. ఉభయులును, సంస్కృతసమాసములును, క్లిష్టార్థములును మొదలయినవానిని తెనుఁగు వ్రాఁతలయందుఁ బ్రయోగించుట కసమ్మతమునే చూపుచున్నారు. తెనుఁగుశైలి సులభముగా నెల్లరకు బోధపడునట్లు రచింపవలయుననియే వీరిరువురి యుద్దేశమయి యున్నది. అట్లు వ్రాయలేనియెడల వ్రాయలేనివారి కర్మము గాని వారు వ్రాయఁగలుగుట వ్రాయలేకపోవుట యనునది వీరివాదమున కెంతమాత్రము సంబంధించినది కాదు. ఇఁకను వీరికి భేదముగానున్న యంశ మొక్కటియే. భాషాశబ్దములు గొన్నిమారి నూతన ప్రత్య

యములను బొందియున్నవి. అట్లు నూతన ప్రత్యయములతోఁగూడిన పదములను గ్రంథములయందుఁ గాని, వ్రాఁతలయందుఁ గాని వాడుట కనుజ్ఞ యిమ్మని క్రొత్త తెనుఁగువారు వేయివిధములఁ బ్రార్థించుచున్నారు. వీరు ప్రార్థించినకొలఁది ప్రాఁత తెనుఁగువారు వారింత కొత్తెక్కి యూఁదుచుండి మే మనుజ్ఞ నీయమని గట్టిగా చెవులు మూసికొనుచున్నారు. అనుజ్ఞ నీయకపోవుటకు వీరి కేమధికారముగలదో తెలియరాకున్నది. అయిన నిం దెవరిదితప్పు. అధికారములేని వారియం దధికారము నారోపించి మీరు వారియం దధికారము చెలగింపుఁ డనిన నట్లుసేయక మానువారెవరు?

అయ్యలారా! వింటిరికదా యుభయపక్షముల వారికున్న భేదము. ఇది బహు స్వల్పముగానున్నది. వీరు ప్రయోగించెద మన్నవి పదియో పన్నెండో వాడుకలో నున్న రూపములు. ఈపన్నెండు రూపములను వారుకోరినట్లనుజ్ఞ నిచ్చిన వారి కానందమగును. వాదము ముగిసినను ముగియవచ్చును. కాని యింతమాత్రము స్వేచ్ఛ నొసఁగిన బాలురకుఁ గాని, భాషకుఁగాని యెంత మేలుకలుగునో మన మాలోచింపవలసియున్నది. దీనికి మానుముందుగా నిట్టి స్వేచ్ఛ నూతనముగా బాలుర కిచ్చుటకుఁ దగినంత యవసరమేమియో చర్చింపవలసియున్నది. ఈ యావసరమునకుఁ గ్రొత్త తెనుఁగువారు చెప్పు కారణము లేవియన, బాలురు పాఠశాలలో ననేక సంగతులను నేర్చుకొనవలసియున్నది; అన్నింటియందును గష్టమెక్కువగానున్నది. ఆకష్టమునకుఁ దోడుగా మన తెనుఁగు గూడ కష్టముచేసి పూర్వులు రచించిన వ్యాకరణము ననుసరించియే వ్రాయవలయు నని బాలురను బాధించుట యన్యాయమనియు నిదివఱకిట్టి కష్టము మన తెనుఁగువిద్యార్థుల కుండబట్టియే వారు బి. ఏ. ప్యాసయినప్పటికిని పరిశుద్ధముగా మాటాడుటకుఁ గాని వ్రాయుటకుఁ గాని యసమర్థులై సభల యందు గుటకలు మ్రింగవలసివచ్చుచున్న దనియు నిట్టి కష్టము భాషనుండి తొలఁగించిన వీరందఱు భాషను సులభముగ నేర్చి పండితులగుదు రనియు నిట్టి దేశోపకార కరమయిన విషయమును గూర్చి యింత చర్చించి ప్రాఁత తెనుఁగువా రల్లరిచేయుట యుక్తము గాదనియు నుడువుచున్నారు. ఎహా వ్వా! వీరిమాటలు తుంటిగొట్టినపండ్లు రాలెనని చెప్పినట్లున్నవి. మన మన్యభాషను నేర్చుకొనుచున్నాము గనుక ముందు మన స్వంతభాష నసుగంటింపవలయునఁట! అట్లు చేసినఁ గాని యాయన్యభాష మనకు సులభముగ నబ్బదఁట.

ఔను. మన పొరుగువారిల్లు బాగుగఁ గట్టించి మన కద్దెకిచ్చెదరని ముందు మన కున్న స్వంతయిల్లు తెగులుబెట్టుకొనవలసినదే? మన భాషకంటె వేయిరెట్లు కష్టముగా నున్న యన్యభాషలున్ను నన్యభాషలలో నాంధ్రము లన్నియు మనకుఁ గరతలామలకముగా నలవడుచుండఁ మన భాష కష్టముగా నుండుట వలన మనకు సరిగా రాకున్న దట. అందువలననే మనవారింగిలీషులో బి. ఏ. పరీక్ష ప్యాసయ్యి తెనుఁగు శుభ్రముగా వ్రాయలేకున్నారఁట. సిగ్గుచేతను, పవిత్రమయిన వంశములలోని దౌటచేతను, గుణవంతురాలగుటచేతను భర్త తన్నుఁ బిలచినతోడనే వివాదపడి విలాసములు చూపదని పుస్తెగట్టిన భార్యను విడనాడి, బహుప్రయత్నముచేత ధనప్రయత్నముచేత ధనమానప్రాణహానులకైన నోర్చుకొని పడసిన జారస్త్రీని పొందుగని సుఖించెదమన్న వారికిఁ దగవు చెప్పుట కెవరు సాహసింతురు? సాహేబుగారూ! ఏల చిక్కిపోవుచున్నారని రసిన నాతఁడొసంగిన ప్రత్యుత్తరము మీకెల్లరకుఁ దెలిసినదియే కదా! బుద్ధిమంతులార! బాగుగ నాలోచించిన నిది కాదు సబబు. మనము మిక్కిలి కఠినమయిన విషయము లనేకములు పాఠశాలలలో నేర్చుకొనుచుంటిమని, మనకన్నింటికంటె నెక్కువ ప్రధానమయినది యగు మనమాతృభాషను బాగుచేసికొని దాని క్రిందవినియోగ పఱుప వలసినకాలమును మఱికొన్ని విషయములలో వినియోగించెదమని చెప్పుట గొప్పతప్పు. తక్కినవిషయములలోనే కొంతభాగము తగ్గించుకొని, మన మాతృభాష బాగుగ ముందు నేర్చుకొని, తరువాతఁ దక్కినవిషయముల నవకాశమున్నంతవఱకు నేర్చిన బాగుండును పుట్టిననాఁటనుండియుఁ దల్లి స్తన్యమును విడనాడి పరస్త్రీ పాలునే త్రాగుచున్న నాబిడ్డఁ డెట్టి దృఢవంతుఁడుగా నుండునో మీరే యాలోచించుకొనుఁడు. రెండవది మన వారలో ననేకులు మాతృభాషయందు చక్కఁగా వ్రాయలేకపోవుటకును, మాటాడనేరకయుండుటకును మన భాషయొక్క కఠినతయే కారణమఁట! అక్కటా! యింతకంటె మాతృద్రోహము వేఱెయుండునా? పాఠశాలలయందు మాతృభాష మనకెట్టి శ్రద్ధతో నేర్పబడుచున్నదియో మెల్లరకు ప్రత్యక్షమేకదా! ఉపాధ్యాయులందఱిలో తక్కువజీతగాఁడెవఁడనిన తెనుఁగు ఉపాధ్యాయుఁడు. అన్ని పాఠములలోను బాలురచేత మిక్కిలి యనాదరణ చేయఁబడునదేదియనఁ దెనుఁగు పాఠము. అన్ని పరీక్షలలోను మిక్కిలి సులువుగా ప్యాసగుటకు వీలున్న పరీక్ష యేది

యనఁ దెనుఁగుపరీక్ష! అయ్యా చదువ నక్కఱలేక వ్యాసగుట కతి సులభముచేసి తెనుఁగువిషయమయి దినమున కొక యరగంటయైన కాలము వ్యర్థపుచ్చ నవసరము లేక రాత్రింబవళ్లింగిలీషులోనేఁ గృషిసేయుచున్న విద్యార్థులు తెనుఁగులోఁ బండితులయి పరిశుద్ధమయిన వ్యాకరణసూత్రముల ప్రకారము వ్రాయవలెనన్న వారికే గాదు వారిని పుట్టించిన బ్రహ్మకైన శక్యమగునా? తెనుఁగు ఉపాధ్యాయుఁడు బడిలో పాఠము జెప్పెదనన్న నాతని గేలి లాగువాఁ డొకఁడును, నాతఁడు కూరుచుండు కుర్చీయందు ముళ్లు గుచ్చువాఁ డొకఁడునై బాలులందఱు కొట్టిమర్కటపు చేష్టలచేత నాపండితుని ప్రాణము విసిగించి వీరు పోయినఁ జాలునని సించి యాగంటసేపును గాలక్షేపము సేయుచున్నారు. ఇట్టి పెంకెతను లింగిలీషుగంటలో జరుగుచున్నవా? ఉపాధ్యాయుఁడు వచ్చిన తోడనే గడగడలాడుచుఁ బాఠములను జదివి చెప్పి యతి వినయవిధేయతలతో నాతఁడు చెప్పిన ముక్కలను జాగ్రత్తగా గ్రహించి వల్లించుకొనెదరు. అక్కటా! మన మాతృభాషకెట్టిదుర్గతి ప్రాప్తించుచున్నది. మగఁడు గొట్టిన మధుకరపువాఁడును గొట్టుననునట్లు మనమే మనతల్లి భాషయం దిట్టి యనాదరము గనుపఱచుచున్న మన దొరతనమువారంతకన్న తిరస్కరింతు రనుట యొక వింతయా! ఆకృతిని విద్యను గ్రహించు విద్యార్థు లావిద్యయందుఁ బండితులు గాలేదని వచించుటకు మనమే సిగ్గుపడి తలలు వంచుకొనవలసినది. అట్టిదోషములను తొలఁగించి యింగిలీషునకిచ్చిన ప్రాధాన్యము మను తెనుఁగునకుఁ గూడ నొసఁగి దీనియందును పరీక్ష కఠినముచేసి శ్రద్ధతో బాలురను శిక్షించి, తెనుఁగు ఉపాధ్యాయులకు జీతములు హెచ్చించి, తెనుఁగుభాషయందు గౌరవము పుట్టించి సలక్షణముగా భాష నేర్పించిన నేల మనవారందఱు బండితులు గాకయుండురు. నేలను సమముచేసి, గత్తముపూడ్చి విత్తనముఁ జల్లి బాగుగ దోహదముఁ జేసిన నెట్టివృక్షమైన పెరిగి యేల ఫలదాయకంబు గానేరదు? ఇట్టి గట్టిలోపములతోఁ దెనుఁగుభాషను మనము బాలురకు నేర్పించుచు నాలోపములనుఁ దొలఁగింపఁ బ్రయత్నింపక యసలునకే మోసమును దెచ్చి భాషావృక్షమును పెగటార్పఁ జూచుట మన కేదయిన నొక యంగమునందుఁ బుండుపుట్టి బాధపెట్టఁదొడఁగినఁ దగిన చికిత్సచే నది మాన్పుకొనక యా యంగమునే ఖండించి వేయుటవంటిదనుట కావంతయేని సంశయ మున్నదా? కనుక

నో భాషాభిమానులారా! మనబాలురు చక్కఁగా తెనుఁగుభాషలో మాటాడి వ్రాయవలయునన్నఁ బ్రాఁత తెనుఁగును దోసి రాజుచేసి క్రొత్త తెనుఁగునకుఁ బట్టాభిషేకము చేయుటఁగాదు. ప్రాఁత తెనుఁగునే యింత శ్రద్ధతో, సవతితల్లిని చూచినట్లు కాక కన్నతల్లిపై నభిమానము వహించి బాలురకు నేర్పిన క్రొత్త తెనుఁగుయొక్క యావశ్యకతయే లేకయుండును.

ఒకవేళ క్రొత్త తెనుఁగువారు కోరినట్లు పాఠశాలలయందు బాలురు క్రొత్త తెనుఁగున వ్రాయున ట్లంగీకరించిన దానివలన నెట్టి యిక్కట్టులు వచ్చుచున్నవో చూడుఁడు. ఈ క్రొత్త తెనుఁగు వారి యభిప్రాయములు వారితో ప్రతిపక్షము బూని వాదించుచున్న పండితులకే బోధపడకుండ నున్నప్పుడు దీనిసంగతి యేమియో యెఱుఁగని బాలురు క్రొత్త తెనుఁగువారి యుద్దేశములను బూర్ణముగా గ్రహించి వారు చేసిన నిబంధనలకు లోబడియే వ్రాయుచున్నారనుట యెట్టి విశ్వసనీయమైన మాటయో తెలియరాకున్నది. క్రొత్త తెనుఁగనఁగా బాలుర యభిప్రాయము తాము తమ యిండ్లలోను తోడిబాలురతోడను మాట్లాడువిధముననే వ్రాయవచ్చునని కాని మ॥ సెట్టి లక్ష్మీనరసింహముగారు సెలవిచ్చినట్లు పదియో పదివేలో క్రొత్త తెనుఁగువారుచూపిన రూపములను మాత్రమే ప్రయోగించుచు తక్కినదంతయు నాంధ్రవ్యాకరణము ననుసరించియే వ్రాయవలయునని యెంతమాత్రమును గాదు. అందువలననే కదా బాలురు క్రొత్త తెనుఁగుయొక్క పరిమితిని దెలియక తాము స్కూలుఫైనలుపరీక్షలో వ్రాసిన వ్యాసములయందుఁ గొంత గ్రామ్యమైన తెనుఁగును, గొంత హిందూస్థానియును, గొంత యింగిలీషును గలిపి నానాదుర్భాషలను బ్రయోగించి యాంధ్రభాష ననర్థకము సేయుచున్నారు. స్కూలుఫైనలు పరీక్షకొఱకు సంవత్సరమంతయు జీతమును చెల్లించి, సకలప్రయాసలకు నోర్చి పరీక్ష ప్యాసు కావలెనన్న కుతూహలముతో రేయనక పగలనక సర్వదా తన పుస్తకములనే చదువుకొనుచున్న బాలుఁడు తన తెనుఁగు వ్యాసమునందు సావిత్రితో యముఁడు, "మేడమ్" అనియు "ఈ మాదర్ ఛోత్ లన్ని నాదగ్గిర పనికిరావుసుమ్మా" అనియు వ్రాయుటకు సాహసించుట తనకెట్లు వ్రాయుటయో తెలియక చేసిన పనియో బుద్ధిపూర్వకముగా పెంకెతనముకొఱకు పరీక్ష ఫేలుకాఁగోరి చేసినపనియో మీరే యూహించుకొనుఁడు. ఇట్టి దుర్భాషలను బాలురు వేలు, లక్షలును వ్రాయుచున్నారు. వీరికేమయిన భాషావిషయికజ్ఞానమున్నట్లు చేయుదురా?

(సశేషము)

మీద్కి దౌడాయించినారు యింతలో రాజు గార్కి రెండోఫలిగాదు రెండుతోడలు గుచ్చుకొని దూసిపోయింది. దగ్గరవున్న సర్దార్లు సఖుసర్దారులు వఖకాల్కి గుండుదెబ్బలుకున్నవి. తతిమ్మా రాజులు అంతా వచ్చారు. శిబ్బందీవారు అందరూవచ్చారు. పాలురాజు మాత్రం తన తా॥ పదహారుగుఱ్ఱాల తోటి శత్రువులమీద్కి దవుడాయించేసర్కి ఫిరంగులదగ్గిర పనియునాగుఱ్ఱాలు పాతిమగు తన వంటి గుఱ్ఱంతోటి ఫిరంగులు దాటి యిరువైవొక్కయిందిని హతిపర్చి అక్కడికి కత్తి మొరవపోతే అప్పుడు చేతి కత్తితీసుకుని వింత వింతలుగా నర్కులాడుతూ చిత్ర కొశలంజూపి యుద్ధంచేస్తూవుండగా యింతలో రాజు గారి తా॥ అననబేగ పటాలంవచ్చి బహుమానంచేసి ఫిరంగులమీద చెయివేసి ఆక్రమించినారు. యింతలో పాలురాజు తిరిగి మహారాజులుంగారిని చూడదాన్కు ఆయన సామీప్యానకు వెళ్ళేసర్కి ఆమహారాజు లుంగార్కి యెదురు రొమ్మునిండా యిరవైముప్పయి గుళ్ళుపట్టుకొని రంగ, రంగ అని స్మరణచేస్తూ ప్రాణ వాయువులు వదలుతూ ఉండేసరకు మహాప్రభో మీ వంటి మహారాజుకు యీలాగంటి గతులు సంభవిం చెగదా అని చాలా దుఃఖించి తిరుగా యెదుటి లష్కరుమీదికి పోయి నర్కులాడుతూ వుండేసర్కి ఈపరాక్రమం యావత్తూ కర్నలుఫిడిగ్లాసు చూచి నేను బహువరువారి లడాయిన్ని చూచినాను గాని యితనివంటి శౌర్యసంపన్నత కలిగిన శిపాయీని చూడ లేదని స్తోత్రంచేసి యితణ్ని యేవిధంచాతనయినా పట్టుకొమ్మని శెలవు యిచ్చితే యేవిధంచాతను పట్టు బడకపోతే యీవీరుడు యేమార్గానను చిక్కేవాడు కాడు. యిదటిబలం హతమయ్యేపర్యంతరం యీ తీరున యుద్ధం చెయ్యగలవాడు. మనం సంశయించి తిరుగా లష్కరును యావత్తు చంపివేస్తాడు. అని విచా రించి కాల్చివెయ్యమని వర్డరు యిచ్చేసర్కి దూరం గా నిల్చి అగాదుచేసి కాల్చివేశినారు.

యీపాలురాజుకు అదివరకు ముప్ఫైసంవ త్సరములు యింకా వివాహంలేదు. యితనిపరాక్ర మం యావత్తు కుంఫిణీవార్కి మనుష్యులేమి అసను బేసకు ముందావతొల్కి మనుష్యులేమి మాది బహు ఆశ్చర్యపడ్డారు. నాల్గవిముసాలకు మును పుగా రాజుగారు శెలవుయిచ్చినట్టు గనుక అయినా యీపాలురాజు తన పదహారుగుఱ్ఱాలతోటి కుంఫిణీ లష్కరు యావత్తు సరిపుచ్చెను. శాత్రవంతానకు యింతవాడు లేడు. యీలాగనే శైవసగరాయుడు యుద్ధరంగమందు పడ్డతరువాతను అసల్ చేసు కునుం దారు తనశిబ్బందీతో నారబటీవారిమీద యెదిరించి అఘోరముగాను యుద్ధంచేశి తనతాలూకు పటా లంలో ముప్పైమంది ప్రతికి తతిమ్మావారు హత మయినారు. అక్కడికి మందుగుండు యావత్తు పట పోయినది గనుక అంకట అసలీబేగ రాజుగారును హతమయిరి. తతిమ్మా సరదార్లున్నూ సిబ్బందీపాయి లు యిళ్ళను యిక్కడ యెవరిని ఆధారంచేసుకొని యుద్ధం చెయ్యాలనిచూస్తున్నది గనుక నా ప్రభువై నా పున్నాడుగనుక నా శిపాయిగిరినామ నా॥ ని పోణ్క్రరంగా నావలసినది యేమి గనుక అని విచారించుకొని తమవారిలుకింద వేసిచుట్టుకొని హతశే షమయిన ముప్పయిమందిశిపాయీలతోటి రాంభూ మివిడిచి కాశీపురంలో నారాయణబాబుగారు వుం డగా వారిలోపోయి కల్సుకున్నాడు యింతటిశిపాయి ప్రపంచంమీద నద్వితీయ్యం—

ఆతర్వాతను కుంఫిణీవారు విజయరామరాజు గారిని జయించి పట్నానాభంలోకివచ్చి రాజుగా రితోశెఖానా మొదలయిన సామాను దోచుక్కొని అక్కడినుంచి యుద్ధరంగమందు రాజుగారి రాజబంధు వులు వోటమి ధరించుకొన్న వెల ఖరీది సొమ్ములు తీసుక్కొని శవాలమీద బట్టలుకూడా తీసుక్కొనిపోయి నారు. మహారాజులుంగారు ధరించిన నగలు పత కాలు యావత్తు తీసుక్కొన్నారు. పరకేకడా కట్టు కున్న వస్త్రంకూడా విప్పుకొని పోయినారు. ముక్క రెండుఘడియలుకు మళ్ళీనాశంనుంచి రాద్దను— పోయి కన్నగాలు పిండిగ్లాసుతో విజయరామరాజు గారు వచ్చారని చెప్పేసర్కి ఆమాటలువిని రాజు

గారు పారిపోయినా రనుకున్నాము. గాని యిట్లా చస్తాడన్నమాట యెరగను అతిత్వరగా రాజాగారు పడ్డచోటికి వచ్చి రణభూమియందు గాయాలుతగిలి పడివున్న రాజునుచూచి టోపితీసుకుని బహు దొడ్డ రాజుపోయినాడని చాలా దుఃఖపడి పాలకీలోయెక్కించుకొని తీసుకుపోయినారు—ఆసమయంలో కాశీనుంచి గంగకావిళ్లు వచ్చినవి గనుక స్నానంచేయించి సాయంకాలం యింగ్లీషువారు ఫిరంగులు కాలుస్తూరాగా రామావధానులు మొదలయ్యినవారు తీసుకునిపోయి అగ్నిసంస్కారాదులు చేయించినారు ఆదినం పద్మనాభంలో రాజాగారు ఝాము ప్రొద్దుపలోపుగా యుద్ధరంగమందు పడ్డారు. సాయంకాలాన్ని శ్రీకూర్మం శింహాచలం మొదలయిన దివ్యస్థలాలలో విజయరామరాజుగారు, హాల్రాజు, ఘ్రాసపాటి విజయగోపాలరాజు మొదలయినవారితోటి అక్కడి స్త్రశిజ్ఞాలకు కనిపించినారు వీరు యింత మహాత్ములు—


యిక యీసరికి బ్రతికివున్నవారిసంగతి— శీతారామరాజుగారు తమ చిన్నవాండ్లను శింహాచలంలో వుంచుకుని తండ్రికిమాత్రం ఘాతచేశి తమ్ముకుపోయినతరువాత తమకొమాళ్లకు రాజాంగం వస్తుందనుమాటలు కిందితు మనసులోవుండేది లోకులక్కు చూపడానుకు విజయరామరాజు వెఱ్ఱివాడై పోయినాడు. శీతారామరాజు యెక్కడవున్నా దుర్యోధనసంపదగా వున్నది అని సంతోషపడేవారు. అటువంటి సంపతిలయకారణానికి మూలం యీయన పెద్దకొమారుడు నృశింహగజపతిమహారాజులుంగారికి శింహాచలంనుంచి చెన్నపట్నం వెళ్లుమని శెలవుయిచ్చినారు. అప్పుడు కుంఫిణీవారికి శీతారామరాజుగారిభార్య సుందరయ్యాగారు యిచ్చిన్నవారు నాపెద్దకొమారుడు యితణ్ని వదలివుంటే నాప్రాణాలు నిలవవు. యేలాగయినా దయచేసి యీచిన్నవాణ్ని నాదగ్గిరవుంచక కాని అనుకూలం కాదని నిండా విచారపడి ఖబరుపంపించె గనుక తరుగా కుంఫిణీవారు వర్తమానం పంపించినది. విజయరామరాజుగారు పరలోకగతులైతే యేమి చేసినరు గనుక మీరుచస్తేచెడిపొయ్యేదియేమివున్నది. యింతకు తండ్రిదగ్గిరకు తీసుకుపోతాము గాని మరి వకటికాదు. యిందుకు మీరు దుఃఖపడడానుకు నిమిత్యంలేదు. పొమ్మనుమని రెండు కుంఫిణీలవారు వచ్చి నృశింహగజపతిగారిని తీసుకునిపోయి చెన్నపట్నంలో తండ్రిదగ్గిర ప్రవేశపెట్టినారు. మరికొన్ని దినములకు తతిమ్మా చిన్నకొమాళ్ళు యిద్దరున్ను చిన్నకొమార్తె తతిమ్మా చిన్నవాళ్ళు అందరితోను చెన్నపట్నం రావడానకు ప్రయాణమయి పెద్దకొమార్తెను మాత్రం అత్తవారియింట్లో విడిచిపెట్టి వీరు అంతా వక బారాకు ప్రవేశించినారు. మరికొన్ని దినములకు శీతారామరాజుగారు బ్రతికియుండగానె మందర పెద్దకొమారుడు తు॥ రెండోకొమారుడు అ॥ మూడోకొమారుడు యిట్లా వరసగా ముగ్గురు కొమాళ్లు గతించిరి. గనుక పుత్రశోకాలు విస్తరించి అనుభవించి మరికొన్నిదినములక్కు చన్నపట్నంనుంచి కుంఫిణీవారిచేత శెలవుతీసుకుని దేశంలోకి రావలెనని వస్తూ తిరుపతిమీదుగా వచ్చి అలమేలు మంగాపురం రాగా వేరాజుగారికి దేహం స్వస్తత లేక పరలోకగతులైనారు. ఆయనభార్య సహగమనంచేసింది—

యిందుక్కు లోపైనం విజయరామరాజులుంగారు పద్మనాభందగ్గిర పోయినతర్వాతను యీయన కొమారుడు నారాయణ గజపతి మహారాజులుంగారు కాశీపురంలో ప్రవేశించి కుంఫిణీవారికి పట్టుబడక్కమన్యాలలో వున్నారుగనుక ఆసమయంలో మన్యప్రజమీనారులు యావత్తు ఫితూరీచేశినారు అందులో పాలకొండ విజయరామరాజుగారు మాత్రం కుంఫిణీవారితో బాగా యెదిరించి విరఘట్టాం కోటలో వుండి జమయ్యాకు చేసుకుని నాలుగునెలలు లడాయీ చేశేటరకు కుంఫిణీవారు అక్కడి ఫిరంగులు చాలక చెన్నపట్నం నుంచి బొంబాముఫిరంగులు తెప్పించి సాధించవలె నని వకదినం అఘోరమయిన యుద్ధంచేశి అక్కడికి లొంగక పోయిరి. గనుక వకకోణాన కోటకు [illegible] ఆదినం

కోటలో వున్న పాలకొండ విజయరామరాజు తిరు పరాక్రమం యావత్తు అగపర్చి అనేకమందిని చంపినారు గనుక కుంఫిణీవారు యిందును గురించి చాలా శ్రమపడ్డారు గాని సాధించలేకపోయినారు. యింతలో కోటలో వారికి భత్యభక్ష్యాలున్ను లేకపోయినందున్ను వుండి నిభాయించలేక కోట విడిచిపెట్టి లోపల ప్రవేశించి ఫితూరీచేశినారు. వారు పారిపోయిన నాలుగుదినములున్ను వారికి తెలిశి కుంఫిణీవారు కోటలో ప్రవేశించి చింత చెట్లు యావత్తు కొట్టి పారవేశినారు పాలకొండ విజయరామరాజు గారు కొండల్లో ప్రవేశించి చేశ్ని ఫితూరీ యింతంతి కాదు. ఆ॥ అతని పెద్దకొమారుడు అతనితో విరోధపడి తండ్రినివిడిచిపెట్టి తల్లినికూడ తీసుకొని కుంఫిణీవారిదగ్గిరకు వచ్చేవరకు అతణ్ని చేపట్టి తండ్రి వినహాచేసి యితనికి పట్టంకట్టినారు. యిట్లా జరుగుతూ వుండగా యీ పట్టంకట్టిన చిన్నవాడున్ను పోయినాడు గనుక అతి॥ ఆ రాజ్యం అడమనిష్షి చేస్తూ వచ్చినది. అటుత॥-

జాతులవారికి తోచినలాగు విజయరామరాజు కింద వున్న యిద్దనిమిది జమీదారులలో వకజమీదారుడు యింతపనిచేసినాడు. విజయరామమహారాజులుంగారు నిబద్ధిగా మనతోను యుద్ధం చేస్తే మనకు బహు ప్రయాస తగులును అయిన వైరితనంచాత పంజానున్ను చంపక మనతోనున్ను కత్తికట్టక తనుమాత్రం చచ్చిపోయినాడు. అని అప్పుడు తోచి నారాయణగజపతి మహారాజులుంగారివద్దికి సమాధానం మాటలుజర్గించి నెల ౧కి పన్నెండువేల రూపాయీలు తౌజీ యిచ్చేటట్టున్ను ఆరునెలలవాటిక్కి మీ రాజ్యం మీకు యిస్తామని ఖరారు చేశి మేస్తరువైపు దొరవారు సమాధానం చేశి పూసపాటివారిని శ్రీరామనగరంలో తెచ్చి ప్రవేశ పెట్టినారు. అక్కడ కొన్నిదినములు వున్నతరువాత బంగాళానుంచి లార్డు వచ్చినారు. గనుక నారాయణగజపతిమహారాజులుంగారు పోయి కలుసుకున్నారు. అప్పుడు లార్డు యీయనను చూచిన యితనిమాటలున్ను సౌందర్యానకు సంతోషపడి మీ రాజ్యం మీకు యింమను మని వైపుతో చెప్పి పోతాము. అని శెలవు యిచ్చినారు. త॥ వైపుదొరవారు చేశిన కుయుక్తి మరి రెండు నెలలకు వీర్కి రాజ్యం యావత్తు యిస్తె మీరిపోతారని సఖం రాజ్యం ప్రస్తుతంలో యిస్తూ వున్నాము. తతిమ్మా మీరు పెద్దవారు అయితే యిప్పిస్తామని శెలవుయిచ్చి తన శయిశక్తులను మంత్రాంగం చేశి కుదిర్చి మన్యాలుయావత్తు యావరిసంస్థానం వారికి యిచ్చి వీరికిపంన్నెండు లక్షలరూపాయీల తాలూకా యిచ్చి అందులో తమకు ఆరు లక్షల రూపాయీలు యిచ్చేటట్టు నిష్కరుష చేసుకున్నారు యిదిగాక రాజాగారి రాజబంధువులకు లక్షరూపాయీలు మొఖాసాలు వుండగా యిది కూడా వారికి యిచ్చినారు. యీదినంవరకు నారాయణగజపతి మహారాజులుంగారు రాజ్యం చేసుకుంటూ వున్నారు.

సమాప్తము



సీ. వెలసిన శల్లితావరిలోని గల యగ్ర
హారంబులకు మణిహారలీల
మాధవ పేరునసిమాధవ దేవర
కర్పించె నుతి భక్తి మెరయ గొమ్మ
మాంబిక నిత్యనైవేద్యపు చోడదండేరు
దద్దేవునకు నివేద్యమున కధిక
తారాచిరంబుగ పేరెల్ల చెర్వు నా
క్షేయదిక్కున గడు శాయితముగ
బరగ కొరసంఖ్య నిరువొందభూమి ర
హించు తారకముగ నిచ్చె దేవ
తాగ్ర జన్మసమితి యనుమతంబున శకా
బ్దము విభాద్రి దిగ్మితముగ వెలయ॥ ౪॥
గట్టుబడి బ్రంహావి దక్షిణంబునం
బుట్టి భూమి దాని భూమి మాధవ
భట్టికేనా గనుమా నివేద్యంబున కిచ్చెన్॥ ౫॥
మానవతీ లలామ గుణ మంటన మండితగొమ్మ
మాంబ యం
భోనిధికిన్ సమానమన బాల్పు తటాకము
నిల్పి ధర్మసం
తానము గాగ దానికి నిదక్షిణదిక్కున సస్యశాలినీ
మానకు మున్న తోటయును మాధవదేవరకిచ్చె
భక్తితోన్॥ ౬॥
పూని నివేద్యముల్ నడుప భూమి యెనుం బదార్ల
కొధిపాధమున
తాన్యవము వృత్తితోటయును మున్నంబున నిచ్చిన
గొమ్మ మాంబికా
సూనుడు దండనాథ నిధి చోడునకుం గరు
ణించి యిచ్చె సం
తానము శ్రీయు నాయువు ప్రతాపమునుం
గమలాక్షు భక్తితోన్॥ ౭॥

బహుభిర్వసుధా దత్తా
రాజభిస్సగరాదిభిః
యస్య యస్య యదా భూమి
తస్య తస్య తదా ఫలం॥
స్వదత్తాం పరదత్తాం వా
యో హరేతి వసుంధరా
షష్టిర్వర్ష సహస్రాణి
విష్టాయాం జాయతే క్రిమిః॥

శ 1313

కొలని రామన్న

గుంటూరుజిల్లా యిలాకా తెనాలితాలూకాలోచేరిన వం॥ పెరవలి గ్రామంలో వేంచేసియున్న శ్రీమాధవస్వామి ఆలయంలో తిరుగబొలమంటపం పడమర రెండవ స్తంభంమీది శాసనము—

శ్రీశకక్ష్మాపాల శేఖరాబ్దంబులు భువనైక గణనాను భూమిసంఖ్య। తదనంతరంబునందగు ప్రే వళంబిలో మహితంబుగా మాఘమాసమందు। దశమి శుద్ధత్రయోదశి బృహస్పతివార కలనంబున...... ......లయుచుండె। శ్రీగౌరాంగంబున వెలయునా కొలతికరణంబు విశాలకంబు నొప్ప। పెరవలి పట్టణంబున ధీమరాయన మరుండు కొలని రామన్న యనుమం। పరగ మాధవ పెరుమాళ్ళ భక్తితోడ। దగ ప్రతిష్ఠించె నాచంద్ర తారకముగా॥

దక్షిణాపురం పొలవ చింతగుంట తూర్పున పుట్టెండుభూమి మాధవదేవరకు రామన్నగారు సమర్పణ చేసిరి.

శ 1140

పోలయ—

గుంటూరుజిల్లా యిలాకా బ్ర॥ గుంటూరులో రామచంద్రపురం అగ్రహారంలో శ్రీనృసింహస్వామివారి ఆలయం ముఖమంటపంలో ఉత్తరపు స్తంభం మీది శాసనము—

శ్రీకమలజ కుల తిలకుడు। రాగా శశివదన డాంగిరసగోత్ర పవి। శ్రీకరుడు గుణాకరుడు. దివా।

కను దుదయించె వంశ వర్ధనుండనంగ॥ ౧॥ ఇతనికి కొనఘుడు లక్ష్మీ యుతు డైనఁడగు జోయినయ్యా డుదయించె బృహ। స్పతిసుతి పితరము దతనికి వరుసతి ఘనుడనగ చింత వయ్యన్నడు బుట్టెన్॥ ౨॥ ఆచింతనయ్యనకు కన। కాంబల పైన్యనకు బయ్యా నయ్యాను రుధిపు। త్రాజిత పదాన్య గుణయుతు। డై చతురకళా ప్రవీణుడై యుదయించెన్॥ ౩॥ మనునిభు డమాత్యకొరక్కి ఘనుడుచయ కుమారమాంబి కకు సుతుడు శివా। చరణ రతిన్పరుడగు పోలయ। జననుతయశు డుబ్బట్టె చంపకాసను డెలమిన్॥ ౪॥ విమలసుకీర్తి స్ఫారుడు, కొమరగు శ్రీయాజ్ఞపల్కి కులభూషణుడై। తన తల్లిదండ్రులకు నిత్యము బరమ ప్రీతి నధిక ధర్మంబమరిన॥ ౫॥

శకవర్షంబులు ౧౧౪౦ అగు నేటి జ్యేష్ఠ బ ౭ యా గురువారంనాడు శ్రీశుదుండు వెల్లి అనంత శయనదేవరకు నాచంద్రార్కంబుగా నఖండవర్తి దీపంబునకు నిచ్చిన మొదవులు ౧౩ పీనిం జేకొని యింపొర్చన బోయిని కొడుకు సూరిబోయిండు తన పుత్రపౌత్రికము తవ్వెండు నెయ్యి నడుపంగల వారు —

శకం — లేదు

విష్ణువర్ధన మహారాజు

గుంటూరుజిల్లా యిలాకా క॥ పాతగుంటూరులో కరణం పాత్రూరు అప్పయ్యయింట్లో వున్న రాగిశాసనం —

స్వస్తి శ్రీమతాం సకలభువన సంస్తూయమాన మానవ్య సగోత్రాణాం। హారీత పుత్రాణాం, కౌశికీవర వరప్రసాదలబ్ధ రాజ్యానాం। మాతృగణ పరిపాలితానాం। స్వామి మహాసేన పాదానుధ్యాతానాం। భగవన్నారాయణ ప్రసాద సమాసాదితవర వరాహలాంఛనేక్షణ క్షణ వశీకృతారాతి మండలానా మశ్వమేధావభృథస్నాన పవిత్రీకృత వపుషాం చాళుక్యానాం। కులమలం కరిష్ణో స్సత్యాశ్రయ వల్లభేంద్ర స్యానుజభూవ త్రిద్యాధిపత్య నిరర్ష్యాం కు శ్రీవిష్ణువర్ధనో మహారాజేంద్రః। సమస్తాంధ్ర విషయాక్సాధుత్వాభోర దుర్జయ యానత్కులబలః। సంప్రాప్య బత్రప్రధమం సకు వేగీదేశ మాత్మ్యాపాత్ర్యప్రోక్త జితమను చరితప్రస్ధి। వర్షాణ్యష్టాదశాక నోత్ర్రాజ్యం। తత్పుత్రాజయసిహ్వ మాస్త్రి గుస్త్రిం శతఃభువన రత్తకు త్ర్యాతు రింద్రరాజ తనూనాం శ్రీవిష్ణువర్ధనో రాజ్యం। వర్షాణి నవా కాక్షి తత్సూనుమర్ధంగి యుక్తైతె విజయాసచపంచాధిక వింశతి వర్షాణ్య కరోదనాకులం రాజ్యం తస్యసుతో జయసింహ స్త్రయోవశాబ్దా భు రత్వదనీతలః। భ్యయమాతు రను జెస్యచ రాజం పదకుయతె కొక్కిలి మార్షసా। తస్యా ధముఖ్యాశేష్ఠ శ్రీవిష్ణువర్ధనో స్నపతి। అకృత్య కృతి జితశత్ర సప్తత్రింశత్సమా రాజ్యం। తస్యచ విజయా దిత్య భట్టారక శ్చక్రేత్రం సుతయా॥ అష్టాదశవర్షాణి తన్మాతలవాలయ ద్విజము తవరోస్య। విష్ణువర్ధన నృపతి షట్త్రింశత్సమారాజ్యం కృతవానధత స్యాను విజయాదిత్య నరేంద్ర మృగరాజః। యశ్చాష్టోత్త రశత శివాలయానాం స్వయుద్ధ జయ సంఖ్యానాం। అష్టా చత్వారింశర్వర్షాణి। క్ష్మాముపాల యత్సమస్తా। కలివిష్ణువర్ధనో స్యదతవ ర్యారా గ్యాధిక మిలాము రత్త ద్వాష్ట॥ తస్యచ విజయాదిత్యస్సూనుః। పరచక్ర రాజనృపతిగణగః। సచతుశ్చత్వారింశ ర్వర్షాణి క్ష్మాముపాల యన్మను చరితః। తద్భ్రాతు ర్యువరాజ విక్రమ రవెంగమాంబికాయాం సుతః। యోగియోగ మజనిత్వర రాది వచనాశ్చాళుక్య భీమాధిపః। సోయంటు బలం విజత్వరిపు నిమూర్ణలమున్మూలయన్। బధ్వా పట్టము భూధనస్య సస్ఫూర్భూమేః పతిర్నావశః। యస్మిన్ రాజతిరక్షతి క్షితి తలస్తేనా వినాశం గతాః। జారామారణ భీరవస్సుచరితాజాతా నిరీతిప్రజాః హి। దేశాశ్చ త్రివిధా సురానునిరగొ వృష్టిర్జనపత్తా న్యగా గాగారాగతాః ద్విజేశ్చమకృతాయాగా యథోక్త క్రియాః। మనురివ సకల జనానురంజన ఇవాశేష ధృత్యా వర్ణానాం। కామయివ కామినీనాంయార్జ జనానాం।

ణా కల్పితమ్॥ సపర్వలోకాశ్రయ శ్రీవిష్ణువర్ధన మహారాజాధి రాజరాజ పరమేశ్వర భట్టారకః॥ పరబ్రహ్మణ్య మాతాపితా పాదానుధ్యాతః। అన్వీక్షి క్యాది నీతినిపుణః। గుహాగుహా ప్రసహాతశ్శ్రైత్రైవ నేయ ఇవ వినతానందన జనః। యుద్ధరంగ ఇవ భీమసేనో ధృతప్రచండాదుతి ఖండిలః। పాకునిషు ని వాశినో రాష్ట్రకూట ప్రముఖాం కుటుంబినః సర్వానిత్థ మాజ్ఞాపయతివిదితమస్తువః। కొండిన్యగోత్రాయ వాజస నేయ సబ్రహ్మచారిణె గబ్బిశర్మణః। ఘృతాయానుదక మమణః। పుత్రాయ రంగాదికశ్వర్మాభిధానాయ, అస్మత్కృద్ధ సహాయనిమిత్తె సాధక పూర్వ్యం సర్వకర పరిహార య గ్రామ్మీకృతపడ్డి వాకగ్రామ మస్తావళ గ్రామాధికః। కొప్పనిగ్రామధిక పాత్తూరి పవణతశ్చ విల్లనిగ్రామధికచపోదరు వాకశ్చాస్మాభి సంప్రదత్తా ఇతిఏతే నామనధయః। పూర్వతః పాత్తూరి పర్వతశ్చ పూర్వాంతః। ఆగ్నేయతః। సత్తునామపంద్రతి। ప్రూ ద్భాను గయుగుశ్చ। దక్షిణతః కవనుపతఎకాశాత్। పుమ్మింగమాగతః। పురాణపంథాః నైరుత్యాద స్పవ పంథాః। పశ్చిమతః। పుమ్మింగికొప్పనిగ్రామధిక యో ర్మధ్యే నిజణరినది వాయువ్యతః। కిరకుతిణ సీమ్మన। సీమా వుత్తరతః పంపావది యీశాన్యతః చికల్యారి శీమ్మవళమా। అస్యధర్మ పరిపకే వచిద్బాధా కర్తవ్యా యకరాతిపపంచ మహాపాతక సంయుక్తా నరకం గమిష్యతి। తధాభంగ దత్తావ్యాసేనోక్తం॥ బహు భిర్వసుధాదత్తం। బహుభిస్యాను పాలితం। యస్య యస్య యదాభూమి। తస్యతస్య తధాఫలం॥

స్వదత్తాం పరదత్తాం వా
యోహరేతి వసుంధరా
షష్టిర్వర్షసహస్రాణి
విష్టాయాం జాయతే క్రిమిః॥
సర్వానేతాన్భావినః
పార్థివేంద్రాన్ భూయోభూయోయాచత రామచంద్రః
సామాన్యోయంధర్మసేతుం నృపాణాం
కాలేకాలే పాలనీయోభవద్భిః॥
మద్వంశజాః పరమహీపతి వంశజా వా
పాపాదపేతమనసో భువి భావిభూపాః
యేపాలయంతి మమధర్మమిమంసమస్తం
తేషాం మయా విరచితాంజలిరేషమూర్ధ్ని॥
అస్త్రి క్షిరస్య ధర్మస్య ధర్మస్య కాటయరాజః॥
గ్రామాంగ్రిగానస్స పయః॥
ప్రవాహాః ప్రభూతస్య వసభిలాదభూమి
క్రపాశ్చ వేదాక్త విధిప్రవీణ
భూయాస్సురాకల్పమభూ వసత్యాః॥
శివమస్తు సర్వజగతః।
పరహిత నిరతాభవన్తు భూతగణాః
దోషాః ప్రయాతు నాశసర్వత్ర
సుఖీభవంతు లోకః॥

వరాహరూపం వున్నది.

త్రిభువనాంకుశ మొహరువై పుకొలతి ౦-౦-3 ౧౪ అంగుళము—

శ 1087

రాజేంద్ర చోళుడు

గుంటూరుజిల్లా యిలాకా కూరపాటి తాలూ కాలో చేరిన శిరిపురంలో వున్న శిలా శాసనము—

ఇల వెలనాటిగొంక వసుధీశ తనూభవుడయిన చోడ భూతలపతి చోడపట్నము ముదంబున గట్టె భుజాబలంబునం। గొలదిజయించి యందు రిపుకుంజరు భీముని జంపి ఆంధ్ర భూతలము పదారు వేలు సతత స్థితి నేలె సురేంద్ర లీలలన్॥ ౧॥

స్వస్తి సమస్త ప్రశస్త సహితం శ్రీమన్మహా మండలేశ్వర కులోత్తుంగ చోడగొంకయమహారాజుల ప్రియాత్మజుండైన రాజేంద్ర చోడకుమారుండు కొం డపడమట పర్ణాంటాముడ శిరిపురంబున రామేశ్వర దేవరకు దీపమై వేద్య భోగంబునకై యిత్యాది అక్షయం బున దక్షిణముఖంబై వాడెంద నట్టయినా చరువును గుడియుత్తరంబున తాటికోటయు నూరి తూర్పున

దిగ్భాగంబునందు నాలుపుట్లభూమియు శకవర్షం బులు ౧౦౭౭ అగు పుత్రాయణనిమిత్తంబున స్థానాపతి పాపలకు మానులకు వట్ట్యకుంఠాదిగాను —

శక [illegible] లేదు

అన్న వేమారెడ్డి

గుంటూరుజిల్లా యిలాకా నారేపల్లె తాలూకాలో చేరిన మం॥ పొన్నపల్లిగ్రామం తాలూకు రాగిశాసనం —

కల్యాణం జగతాం తనోతు సవిభుః కాదంబిని నేరుమేదః శ్రీకాంత క్రోడత్వమునః నగౌధి పయసో విశ్వంభరా మున్వహోన్। భా[illegible] ఘనావి[illegible]వశా తోన్మదా [illegible] నిర్వర్తాన్నభుజగేంద్ర మారిన్వసం కీలినా। [illegible] [illegible]నయుగ్మ్య భుజయోర్వృత్తు యంత్ర్యామిదః సార్వత్ర్యః। మద కుంభ పాశ్[illegible]యుగ[illegible] స్రవేణ లోకత్రయః। కాల క్షేపమయిందు మోద్వ [illegible]దా। కాంతః శివప్యాతుః॥౨॥ భివతు భవతాం ఫలాప్తై కల్పలతా కాపికరటిరాజ మాఖం। ఘనగసుధా[illegible]నామాఘులవలత్ లేంబు ముజ కీనుంజా॥౩॥ తమోహరేతాంకర పువ్వవంతో। రాకాను పూర్వా పరశైలభాజో। రథాంగలీలామివదర్శ యంతౌ। పురాపురారిః పృథివీధరస్య॥ ౪॥ యస్నా త్ప విపీతంచిరాయానిమిత్యేయంచ యన్యోగి భి। ర్వల్లక్ష్మీ మృణపాణి పద్మయుగళీ సైవాహ్నై [illegible]లితః। జాతా[illegible]త్రనియంవ్నదీత్రిజగతాం। సంతాప నిర్వాచనే। తస్మాత్కంపభివః వతాదుదభవ వ్యాళోర్గ గుణానాం నిధిః॥ ౫॥ తస్మాదభూత్రోన్ బుధు వేమా నామా। శ్రీశైలసోపాన విధాన శాలీ। హేమాద్రి కల్పార్పిత తాపదత్తో। విప్రేమ భూదాన నిరూఢ కీర్తిః॥ ౬॥ వేమక్షితిశో వ్వవ మేకపాదం। ఖుఃప్రశారం కలికాలకోపాక్। దత్త్వాగ్రహార ద్విజవేదశర్వ్యా పద్మకమ్మెర స్థాపితంచ కారః॥ ౭॥ మాచక్షోణిపతి ర్మహేంద్రమహితః వేమక్షితి గ్రత్నో। రామాదిత్యస్వస్రవ్యో వృథురా [illegible] [illegible]స్య త్రయోనందనా॥ కీర్తాల్యజ్ఞాల్య రెడ్డిపోత నృపతిః శ్రీకోమటీంద్ర స్తతా। నాగమ్మా[illegible] [illegible]పాత్తప పుత్రా ధర్మార్థ కామా ఇవా। ౮। వేమాధిపో మాచవిభుశ్చనందనా। శ్రీకోమటేంద్రశ్చ [illegible] సం శ్రయో। భూలోక మేకో[illegible] [illegible] [illegible]। భూ యోనవతీర్ణావిప రామలక్ష్మణో॥ ౯॥ నూడామణి [illegible]ప్రాణాం దుర్మద [illegible] శిఖర దంభోళిః। సర్వజ్ఞ చక్రవర్తీ [illegible] [illegible] భూపతి జయతి॥ ౧౦॥ [illegible] [illegible] [illegible] [illegible]ముంద [illegible]మాల్యో[illegible] ముఖ[illegible] [illegible]। [illegible] [illegible] [illegible] [illegible] నవహోతే [illegible]॥౧౧॥ [illegible] [illegible] [illegible]లో భూపాల [illegible] [illegible] [illegible] [illegible]నో ధీరో [illegible] [illegible]॥౧౨॥ [illegible] [illegible] ముందుమి తే [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]॥ ౧౩॥ [illegible] శ్రీ [illegible] [illegible] [illegible] [illegible]। [illegible] [illegible]॥ ౧౪॥ శ్రీభట్ట భాస్కరాఖ్యస్య పౌత్రాయ బ్రహ్మనాదః। అష్టాదశానాం విద్యానాం। [illegible] [illegible]॥౧౫॥ పుత్రాయ [illegible] [illegible] వేద వేదాంగ [illegible]। [illegible] [illegible] సాహిత్యం [illegible] [illegible] [illegible]॥ ౧౬॥ ఫణిరాజ మహాభాష్య పక్కికా పరిశీష్టినే। కర్మబ్రహ్మ పరామర్శ మీమాంసా [illegible]॥౧౭॥ [illegible] [illegible] [illegible] సింధుమంథాన భూభృతే। [illegible] [illegible] [illegible] చేతసే॥ ౧౮॥ తస్మై కాశ్యపగోత్రాయ శింగనార్యాయ ధీమతే। శాంతాయ శివభక్తాయ యజుశ్శాఖ్యాయ వేదినే॥౧౯॥ ప్రాదాత్తింగ విషయే [illegible] [illegible]। [illegible] [illegible] ప్రతీరేపర్యవస్థితః॥ ౨౦॥ పొన్నపల్యాంవ్యాయం గ్రామం నిధానం సస్య సంపదాం। సాష్టైశ్వర్యం సాష్ట భోగంధారా పూర్వం ధరాధిపః॥ ౨౧॥ అస్యగ్రామస్య చిహ్నాని దేశభాషయా [illegible]। పొన్నపల్లివేదు వరావకు తూర్పునకు వుత్తరదక్షిణాలుగా పారిన చెర్వుకాగు। అక్కెయ్యాంకకు తూర్పువడమర్లుగా పారిన నూతుల

ఆంధ్ర సర్వస్వము

(మాసపత్రిక)

సంపాదకుఁడు

పడిది వేంకటరావు

సంవత్సరచందా, రు ౩—౦—౦ విడిసంచిక రు ౦—౫—౦

విలేఖకులకు విన్నపము

విలేఖకులు వ్రాయు వ్రాతలకు సంపాదకుఁడు ఉత్తరవాది కాఁడు. ఆంధ్రుల పూర్వాధునిక, మత, సాంఘిక, రాజకీయ, ఆర్థిక, సారస్వత, కళా పరిస్థితులను గూర్చి పరిశ్రమ చేసి వ్రాసిన స్వతంత్ర వ్యాసములు యథారీతిని సత్కరింపఁబడును.

విలేఖకులు తాము పంపు వ్యాసములను, కథలను పద్యములను, చిత్రములను కార్యాలయమునకు సంపాదకుని పేరఁ బంపవలయును. అందు ప్రచురింపుటకు వీలులేనివానిని త్రిప్పి వేయుటకు విలేఖకులే తపాలఖర్చులు భరింపవలయును.

విలేఖకులు వ్యాసములు కాగితమునకు ఒకవైపుమాత్రమే విడియక్షరములతో వ్రాయవలయును.

వ్యాసరచయితలకు మాపత్రిక ఉచితముగాఁ బంపుచుందుము.

అసమగ్రముగఁ బంపు వ్యాసములును, వ్యాసరచయితల పూర్తి చిరునామా లేని వ్యాసములును, ప్రచురింపఁజాలము.

ఇతరత్ర ముద్రితములైనవియు, ఇతరపత్రికలకుఁ బ్రచురణార్థము పంపినవియు నగు వ్యాసములను పంపకుండుటకుఁ బ్రార్థితులు

ఆంధ్ర సర్వస్వము—ప్రకటన రేట్లు

అట్ట

పుట	స్థలము	1 సంచికకు	12 సంచికలకు
2	పూరాపుట	8—0—0	80—0—0
	అరపుట	4—0—0	40 0 0
3	పూరాపుట	8—0—0	80 0 0
	అరపుట	4—0—0	40 0 0
4	పూరాపుట	10—0—0	100—0—0
	అరపుట	5—0—0	50—0—0

లోపల

ఏపుటలోనైనసరే!	పూరాపుట	5—0—0	50—0—0
	అరపుట	3—0—0	30—0—0
	పాతికపుట	2—0—0	20—0—0

ఆంధ్ర సర్వస్వ కార్యాలయము

రాజమహేంద్రవరము

REG NO M

1885

